నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

1

శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం హర్షనీయం



నవతెలంగాణ-అంబర్‌పేట

బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలుపుతూ అసెంబ్లీ సమావేశంలో క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. గురువారం బీసీ బిల్లు ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో ప్రవేశపెట్టినందుకు పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. లేబర్ బోర్డ్ మాజీ వైస్ చైర్మెన్ నాగభూషణం, కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు బిల్లులు శాసనసభలో ఆమోదం పొందిన నేపథ్యంలో హర్షనీయమని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

దోమల నివారణకు పౌరులు అభ్యర్థించండి..

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో నివారణకు చేసే ఫాగింగ్ ఇప్పుడు డిజిటలైజ్ చేశారు. ఫాగింగ్ జరిగే ప్రాంతాలు, సమయం వృధా కాకుండా సమస్యల ఆధారంగా పరిష్కరించడానికి వీలుగా పౌరులే ఫాగింగ్ కొరకు అభ్యర్థించే విధంగా 'మై జీహెచ్ఎంసీ' మొబైల్ యాప్‌లో ఫాగింగ్ రిక్వెస్ట్ పెట్టేందుకు వీలుగా వెసులుబాటు కల్పించారు. ఎక్కడైతే ప్రధానంగా దోమల బెడద ఉంటుందో అక్కడ ఏ పౌరుడైన మై జీహెచ్ఎంసీ యాప్ లాగిన్ చేసి రిక్వెస్ట్ చేయవచ్చు. వారి లొకేషన్, రిక్వెస్ట్ ఆటోమేటిక్‌గా ఆఫీసర్‌కి చేరుతుంది. ఎంటమాలజిస్ట్ దాన్ని ఫాగింగ్ వర్కర్‌కి అసైన్ చేస్తారు. ఫాగింగ్ చేస్తున్న ఫోటో లాటిట్యూడ్ లాంగిట్యూడ్‌తో సహా అప్ లోడ్ చేసి పరిష్కారం అయిపోయిందని అప్డేట్ చేస్తారు. జీహెచ్ఎంసీలో ఉన్న ఫాగింగ్ వర్కర్స్‌కు తగినన్ని స్లాట్స్ అందుబాటులో ఉంటాయి. ఒకసారి రిక్వెస్ట్ చేసిన తర్వాత 100 మీటర్ల ప్రాంతం వరకు, వారం వరకు ఆ ప్రాంతం నుంచి రిక్వెస్ట్ రాకుండా నిరోధించబడుతుంది. ఈ ఫాగింగ్ ఆన్ రిక్వెస్ట్ ఫీచర్‌ని మైజీహెచ్ఎంసీ యాప్‌లో మొదటగా ప్రయోగాత్మకంగా జూబ్లీహిల్స్ సర్కిల్‌లో మొదటగా వాడి ఫలితాలను బట్టి తర్వాత మొత్తం జీహెచ్ఎంసీకి విస్తరించనున్నారు.



స్వచ్ఛ.. పరిశుభ్రత పాటించాలి

- ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు..
- ప్రధాన కేంద్రాలలో డస్ట్ బిన్‌లు..
- స్థానిక ప్రజలు స్వచ్ఛ ఆటోలలోనే చెత్త వేయాలి
- ఏఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి







నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీలోని చార్మినార్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛ.. పరిశుభ్రత పాటించటం లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పర్యాటక ప్రాంతాలు, పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త లేకుండా శుభ్రంగా ఉంచుతున్నారు. రంజాన్ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రధాన కేంద్రాల్లో సిబ్బందితో శుభ్ర పరుస్తున్నారు.

ఆటోమేటిక్ డస్ట్ బిన్‌లు..

చెత్తను చార్మినార్ సర్కిల్ పరిసర ప్రాంతాలలో నిల్వ ఉంచకుండా ఆటోమేటిక్ డస్ట్ బిన్‌లు, ట్రాలీ డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేశారు. రోడ్లపై కాకుండా స్థానిక ప్రాంతాల వ్యాపారస్తులు, స్థానికులు వాటిలో వేయడంతో వెంటనే తొలగిస్తున్నారు. దీంతో చెత్త రోడ్లపై వేయకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అధికారులు సిబ్బందితో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పర్యాటక ప్రాంతాలు చార్మినార్, మక్క మసీద్, మ్యూజియం, ఖిల్వత్ చార్ మహల్ తదితర ప్రాంతాల్లో నిరంతర ప్రక్రియగా చెత్త తొలగిస్తూ క్లీన్ చేస్తున్నామని అధికారులు పేర్కొంటున్నారు. స్థానికులు చెత్తను డస్ట్ బిన్‌లలో వేయాలని అవగాహన కల్పిస్తు న్నారు. ఆయా ప్రాంతాలలో స్వచ్ఛత పాటిస్తుం డటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

స్వచ్ఛ ఆటోలలోనే..

స్థానికులు చెత్తను వేసేందుకు రోడ్లపై, బస్తీల అంతర్గత దారులలో వేసిన ఆ దుర్వాసనతో మనకే రోగాలు వస్తాయని అధికారులు స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. చెత్తను తడి, పొడి వేరే వేరేగా చేసి ఇంటి ముందుకు వచ్చే స్వచ్ఛ ఆటోలోనే వేయాలి. ప్రభుత్వం ప్రజల కనుగుణంగా ఇంటి వద్ద కే చెత్త సేకరించి స్వచ్ఛ ఆటోలను ఏర్పాటు చేశారు. దీంతో చెత్త కుల్లి పోవడం, దుర్వాసన లేకుండా పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అధికారులు పేర్కొంటున్నారు.

ప్రజలు సహకరించాలి..

ఏఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి



ప్రజలు సహకరించాలి.. స్వచ్ఛత పాటించాలని జీహెచ్ఎంసీ చార్మినార్ సర్కిల్-9 ఏఎంహెచ్ఓ డాక్టర్ జ్యోతి తెలిపారు. చార్మినార్, ఘాన్సీబజార్, పట్టర్ గట్టి, మీర్ చౌక్, మొగల్‌పుర, ఖిల్వత్ తదితర ప్రధాన ప్రాంతాలలో డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసి క్లీన్ చేస్తున్నాం. రాత్రి సమయంలో రోడ్ల పై చెత్త వేయకుండా డస్ట్ బిన్ లలో, స్వచ్ఛ ఆటోలలో వేయాలని అవగాహన కల్పిస్తున్నాం. అదే క్రమంలో పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు.

ఆశాలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీనా కలెక్టర్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-ధూల్ పేట్

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని సీఐటీయూ సౌత్ జిల్లా అధ్యక్షురాలు మీనా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఐటీయూ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో ఆశాలతో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆశా వర్కర్లకు ప్రభుత్వం ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయం చేసి జాబ్ చార్ట్ ప్రకటించాలన్నారు. ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశాల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం చర్చించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. డిసెంబర్ 10న ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి ఆదివారం పండుగలకు సెలవులు నిర్ణయిస్తూ వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని, ఆశాలకు పని భారం తగ్గించాలన్నారు. పారితోషకం లేని పనులు చేయించకూడదని ఆశాలకు ఆస్పత్రుల్లో రెస్ట్ రూమ్‌లో ఏర్పాటు చేయాలన్నారు. ప్రసూతి సెలవులను వెంటనే అమలు చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు చెల్లించాలన్నారు. పారితోషికాలలో సగం పెన్షన్ నిర్ణయించాలని, ఆశాలకు ప్రతి ఏడాది 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్స్ సెలవులు ఆరు నెలల మెడికల్ సెలవులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు ఆశాలు సువర్ణ, వై మీన, రీటా, సలోమి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

ఛేలాపురలో కనీస సౌకర్యాలు కల్పించాలి



- సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్..

నవతెలంగాణ-ధూల్‌పేట్

చార్మినార్ ఛేలాపుర లో ప్రజల కనీస సౌకర్యాలు కల్పించాలని చార్మినార్ సీపీఐ(ఎం) జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్ అన్నారు. సీపీఐ(ఎం) చార్మినార్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో చార్మినార్ ఛేలాపుర ప్రాంతంలో ఇంటింటీ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో గుర్తించిన సమస్యలు, ముఖ్యంగా ప్రభుత్వం పథకాలు రాలేవని దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బస్తీలో డ్రయినేజీ సమస్యని పరిష్కరించకపోవడంతో దుర్వాసనతో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రభుత్వం వాగ్దానం చేసిన ఆరు పథకాలు ఏవి అందడం లేదని బస్తీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పించన్లు నేటికీ అందడం లేదని వృద్దులు, వికలాంగులు, వితంతులు ఆందోళన చెందుతున్నారు. రేషన్ కార్డుల కోసం అనేకసార్లు తిరుగుతున్నా రాలేదని వాపోతున్నారన్నారు. పై సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జోన్ కార్యదర్శి అబ్దుల్ సత్తార్, గులాం నసీర్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



24న వరల్డ్ టీబీ డే సందర్భంగా మలక్ పెట్ నియోజకవర్గంలో మలక్‌పెట్ ఏరియా ఆస్పత్రి ఎమ్మెల్యే బలాల టీబీ కిట్టు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్, సూపర్వైజర్ కిషన్ రెడ్డి, గోపీనాథ్, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ తదితరులు

జియాగూడ కమేళాను ప్రభుత్వం ఆధునీకరించాలి

కమేళా ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి.విటల్



నవతెలంగాణ-ధూల్‌పేట్

జియాగూడ కమేళాను ప్రభుత్వం వెంటనే ఆధునీకరించాలని కమెల ఆటో, ట్రాలీ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు జి.విటల్ డిమాండ్ చేశారు. కమెల ఆటో, ట్రాలీ వర్కర్స్, కార్మికులతో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కమెలలో జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పా టు చేశారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లా డుతూ జియాగూడ కమేలపై 5వేల కుటుంబాలు, వివిధ వృత్తులు చేసుకుంటూ లక్షలాది మంది దీనిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఆధునీకరించడంలో ప్రభు త్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసౌకర్యాలతో తమ వృత్తులు కొనసాగిస్తూ కా లం గడుపుతున్నారన్నారు. ఈ మధ్యకాలంలో జీహెచ్ ఎంసీ వెటర్నరీ డిపార్టుమెంట్ అధికారులు నోటీసులు ఇచ్చి కమేళాలో ఎలాంటి వృత్తి పనులు జరగకూడదని ఆయా వృత్తిదారులను, పేద ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిపై వెంటనే సీఐటీయూ స్పందించి ఆటో యూనియన్ ఆరెకటిక సంఘం, చర్మకారి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ధర్నా కార్యక్రమం చేయటంతో అధికారులు వెనక్కి తగ్గారని గుర్తు చేశారు. దీంతో జీహెచ్ఎంసీ కమిషనర్ పేద వృత్తిదారుల పట్ల సానుకూలంగా స్పందించి, తన వంతు కృషిగా ప్రభు త్వంతో మాట్లాడి ఆధునీకరణకు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం అసెంబ్లీలో జియాగూడ కమేళాను ఆధునీకరించటానికి ఈ అసెంబ్లీ సమావేశంలో బడ్జెట్ కేటాయించి ఆధునీకరించే విధంగా తగు చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. ఈ జనరల్ బాడీ సమావేశం లో కమేళా ఆటో యూనియన్ నాయకులు ఎం.రవీందర్, మల్లేష్, శ్రీనివాస్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ కార్పొరేటర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-హయత్‌నగర్

మాజీ కార్పొరేటర్ కొప్పుల విటల్ రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని కెబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో కార్యకర్తల నడుమ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయనకు కార్యకర్తలు, నాయకులు శాలువాలు కప్పి బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు జరిగే రవాణారంగ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలి



- ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్

నవతెలంగాణ-ముషీరాబాద్

నేడు ఇందిరా పార్క్ వద్ద జరిగే రవాణారంగ కార్మికుల ధర్నాను జయప్రదం చేయాలని ఏఐ ఆర్‌టీడబ్ల్యూఎఫ్ (సీఐటీయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రవాణా రంగ కార్మికుల సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నాయని, పోరాటాల ద్వారా మాత్రమే వారి నిర్లక్ష్యాన్ని వదిలించవచ్చునన్నారు. కేంద్ర ప్రభుత్వం ట్రాన్స్‌పోర్టు రంగంలో దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్న విధానాలకు నిరసన తెలియజేస్తూ గురువారం ఏఐ ఆర్‌టీడబ్ల్యూఎఫ్ ఆధ్వర్యంలో సీఐటీయు జోన్ కార్యదర్శి మహేందర్ అధ్యక్షత వహించారు. ఆర్‌టీసీ కల్యాణ మండపం వద్దనున్న డీసీమ్ స్టాండ్ వద్ద డ్రైవర్స్ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి ఏఐఆర్టీడబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని దాని ద్వారా వెల్ఫేర్ స్కీమ్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. 24న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని ఏఐఆర్‌టీడబ్ల్యూ ఎఫ్ నిర్వహి స్తుందని ఆల్ ఇండియా కమిటీ పిలుపుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాంపల్లి జోన్ కన్వీనర్ సి.మల్లేష్. ఏఐఆర్ టీడబ్ల్యూఎఫ్ నాయకులు ఫాజిల్, ఖయ్యూమ్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలతో శ్రమదోపిడికి గురవుతున్న కార్మికులు

- రాజకీయ శిక్షణ తరగతుల్లో సీఐటీయూ..



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్రంలో బీజేపీ విధానాలతో కార్మికులు శ్రమదోపిడికి గుర వుతున్నారని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి శోభన్‌లు అన్నారు. జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ సౌత్ కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐఎస్ సదన్ సంతోష్‌నగర్ ఆఫీస్‌లో మున్సిపల్ కార్మికులకి రాజకీయ శిక్షణ తరగతులు ఉత్సా హంగా నిర్వహించారు. ఈ శిక్షణ తరగతులను ముఖ్యఅతిథిగా, టీచర్లుగా వారు వ్యవహరిస్తూ ప్రస్తుత రాజకీయాలు, శ్రమదోపిడీ పై శిక్షణ తరగతులు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తుందన్నారు. అదేవిధంగా కొత్త కొత్త చట్టాలు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని సూచించారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ జీవో జారీ చేయాలి

- నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ చైర్మెన్ వీజీఆర్.నారగోని



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ జీవో జారీ చేయాలని నేషనల్ పొలిటికల్ జస్టిస్ ఫ్రంట్ (ఎన్పీజేఎఫ్) చైర్మెన్ వీజీఆర్.నారగోని డిమాండ్ చేశారు. గురువారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారగోని మాట్లాడుతూ బీసీ బిల్లుపై కాంగ్రెస్ ప్రభుత్వం ఈ నెల 17న చట్టం చేసిన నేపథ్యంలో విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతూ జీవో జారీ చేయాలన్నారు. పలు డిమాండ్ల సాధన కోసం ఏప్రిల్ 14, 15, 16వ తేదీల్లో ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ధర్నా, ఎన్పీజేఎఫ్ ప్రతినిధుల సమావేశాలు, పలువురి మంత్రులకు వినతి పత్రాలు అందజేత వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పరిపాలనలో బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు, ఎంబీసీ కులాలకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందన్నారు. బీసీల జనాభా 46 శాతం తగ్గించి చూపారన్నారు. బీసీల సబ్ ప్లాన్ ఊసేలేదన్నారు. బడ్జెట్‌లో బీసీలకు నామమాత్రంగా నిధులు కేటాయించలేదన్నారు. రాహుల్ సామాజిక న్యాయం అంటూ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతున్నారని, అగ్రకులాలకు అధికారాన్ని కట్టబెట్టారన్నారు. ఈ సమావేశంలో ఫ్రంట్ నేతలు మీనగ గోపీ, ఆనందలక్ష్మి, పంమేశ్వరి, కె.మహేశ్వర్ రావు, సత్యనారాయణ, మామిడాల రాజు, గుండు అంజయ్య, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి..



- సీఐటీయు ట్రాన్స్ పోర్ట్ రంగం కార్యదర్శి ఎల్.కోటయ్య

నవతెలంగాణ-ధూల్‌పేట్

నగరంలో ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు ట్రాన్స్‌పోర్ట్ రంగం సౌత్ జిల్లా కార్యదర్శి ఎల్. కోటయ్య డిమాండ్ చేశారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌లో ఆటో స్టాండ్, సాలార్జంగ్ మ్యూజియం, అఫ్జల్ గంజ్ పలు ఆటో స్టాండ్ లలో సీఐటీయు ట్రాన్స్ పోర్ట్ రంగం ఆధ్వర్యంలో మార్చి 21న చలో ఇందిరా పార్కు మహాధర్నాను ఉద్దేశించి కార్మికులకు కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంజీబీఎస్ బస్‌స్టేషన్‌లో గత 30 ఏండ్ల నుంచి ఆటోలు ఫైనాన్స్ మీద కొనుక్కొని నడుపుకుంటు జీవనం సాగి స్తున్నార న్నారు. వాళ్ళందరూ హైదరాబాదుకు వలసలుగా వచ్చి బ్రతుకు తున్నారన్నారు. ఎక్కడో అప్పుసొప్పు చేసి ఆటోలు కొను క్కున్న ఆటోలను నడుపుతున్నారన్నారు. తగిన కష్టార్జితం రాక పోవడంతో ఫైనాన్స్ ఇచ్చినవాళ్లు ఆటోలని మూడు నెలలకి సీజ్ చేస్తున్నారన్నారు. నిత్యం.. దినదినం గడపటం గగనంగా మారిం దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డ్రైవర్ల అందరికీ మహా లక్ష్మి స్కీం తీసుకురావడంతో ఇబ్బందులు తొలగిపోతాయని ఎదురుచూస్తున్నారన్నారు. ఆటో డ్రైవర్స్‌ను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీబీఎస్ బస్టాండు ఆటో డ్రైవర్స్ యూని యన్ నాయకులు రాంసింగ్, సంతోష్, మల్లయ్య, కృష్ణ, శ్రీరాము లు, నాగేశ్వర్, సీఐటీయు జిల్లా నాయకులు తదితరులున్నారు.

రవీంద్ర నాయక్‌నగర్ కాలనీలో స్ట్రీట్ లైట్ పోల్స్ ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

రవీంద్రనాయక్ నగర్ కాలనీలో స్ట్రీట్ లైట్లు పోల్స్ ఏర్పాటు చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణ నాయక్ అన్నారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జీహెచ్ఎంసీ చాంద్రాయణ గుట్ట సర్కిల్-8 డిప్యూటీ కమిషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్ట్రీట్ లైట్లు లేక స్థానిక ప్రాంతాల్లో చీకటిగా మారుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో యువకులు సెల్ ఫోన్లలో సోషల్ మీడియాలో టైం కేటాయించడంతో మానసికంగా బెట్టింగ్ యాప్‌లతో మోసపోతున్నారన్నారు. వాటితో పాటు అనేక ఒత్తిడిలకు గురి అవుతున్నారన్నారు. మానసికంగా ఇబ్బంది లేకుండా ప్లే గ్రౌండ్లో స్పోర్ట్స్ వైపు మొగ్గు చూపడానికి స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. యువకులకు క్రీడల్లో ఉత్సాహంగా ఉన్నవారికి ప్లేగ్రౌండ్స్ లో సౌకర్యాల కోసం డీవైఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్ నగర్ కాలనీ యువకులు రాజా, శ్రీకాంత్ డాక్టర్ బాబు, నవీన్, బీచ్యా శ్రీనాయక్, దీపక్, సాయి మురళి తదితరులు పాల్గొన్నారు.

దుర్గాబాయి దేశ్‌ముఖ్‌లో ఘనంగా లాంప్ లైటింగ్ సెరిమనేని



నవతెలంగాణ-అంబర్‌పేట:

దుర్గాబాయి దేశ్‌ముఖ్ నర్సింగ్ యూనిట్స్ వారు 34వ బ్యాచ్ జీఎన్ఎమ్ 21వ బ్యాచ్ బీ.ఎస్.సీ నర్సింగ్ విద్యార్థులు లాంప్ లైటింగ్ సెరిమనేని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి ప్రొఫెసర్ డీబీ. విద్యుల్లత, నర్సింగ్ డిప్యూటీ డైరెక్టర్ ఉషా కందా ప్రెసిడెంట్, డా.జి.ఎల్.కె. దుర్గా నర్సింగ్ యూనిట్లు అధ్యక్షురాలు, డా.ఎ.రమాదేవి కార్యదర్శి, నర్సింగ్ కె. శ్రావ్య స్పందన ప్రిన్సిపాల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, .బి.సింపుల్గారు పాల్గొని ఈ సందర్భంగా ప్రొఫెసర్ డీబీ. విద్యుల్లత మాట్లాడుతూ దుర్గాబాయి దేశ్‌ముఖ్‌లో చదివిన విద్యార్థులు దేశ విదేశాలలో పనిచేస్తున్నారని అంటూ విద్యార్థులకు ప్రేరణను కలిగించారు. ప్రెసిడెంట్ ఉషా కందా మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులకు ఉండాల్సిన ఓర్పు, త్యాగం పట్టుదల క్రమశిక్షణ ఉండాలని అలాంటి వారికి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులతో తన అనుభవాలను పంచుకున్నారు.

రామ్ గోపాల్‌పేట్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-బేగంపేట్

సనత్‌నగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్ ఆధ్వర్యంలో 42శాతం బీసీ డిక్లరేషన్ చేసినందుకు గురువారం రామ్ గోపాల్‌పేట్ డివిజన్ విక్టోరియా రాణిగంజ్ సర్కిల్ వద్ద రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పే డివిజన్ కాంగ్రెస్ నాయకులు రహీం భాయ్, సాదిక్ బాయ్, రఘు ముదిరాజ్, రఘు యాదవ్, అఖిల్, యాసీన్ కురేసియా, ఎల్లేష, ఈశ్వర్, పాండు గౌడ్, జై కృష్ణ, కాంగ్రెస్ అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మహిళలు హక్కుల కోసం పోరాడాలి



నవతెలంగాణ-బేగంపేట్

మహిళా సాధికారత, మహిళలు తమ హక్కులు సాధించుకోవడం కోసం పోరాడాలి. దీని కోసం కాంగ్రెస్ పార్టీ ఇందిరా ఫెలోషిప్ అనే స్కీం ప్రారంభించింది. ముఖ్యంగా మహిళల శక్తివంతతను పెంపొందించి, కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకత్వంలో వారి భాగస్వామ్యాన్ని పెంచేందుకు కృషిచేస్తోందని సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి డా.కోట నీలిమ అన్నారు. బేగంపేట్ శ్యాంలాల్ బిల్డింగ్స్ వద్ద ఒక మహిళా కార్యక్రంలో ఆమె మాట్లాడారు. ఇందిరమ్మ దేశానికందించిన సేవలను నాడు, నేడు, ముందుతరాల వారు కూడా గుర్తుచేసుకుంటూనే ఉంటారని ఈ సందర్భంగా అన్నారు. మహిళ అంటే ఒక శక్తిస్వరూపిణి అని, తమ హక్కుల సాధనకై పోరాటంలో ఎల్లప్పుడూ ముందుండాలని, వారికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహకరిస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో ఇందు శ్రీరంగం, విజయలక్ష్మి, రమణి రెడ్డి, అంజలి యాదవ్, రమాదేవి పాల్గొన్నారు.

ఓయూలో భారీ ర్యాలీ



- పరిపాలన భవన్ ఎదుట సర్క్యులర్ ప్రతులు చించివేత, ధర్నా

నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు చేయకూడదని అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌కు వ్యతిరేకంగా గురువారం ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో యూనివర్సిటీలో భారీ విద్యార్థి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరిపాలన భవన్ ఎదుట సర్కులర్ ప్రతులు చించివేస్తూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగానికి విరుద్ధంగా సర్క్యులర్ విడుదల చేసి విద్యార్థుల గొంతు నొక్కుతుంటే ప్రభుత్వ పెద్దలు మౌనంగా ఉండటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఓయూ విద్యార్థుల సమస్యలను పరిష్కరించే బాధ్యత నుంచి తప్పించుకోవడానికి ఓయూ వీసీ ఎం. కుమార్ దొడ్డి దారిన సర్క్యులర్ తెచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఉద్యమానికి, మార్పు కోసం జరిగిన ఉద్యమానికి ఓయూ వేదికైందన్నారు. దీని కారణంగానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ఏడో గ్యారెంటీ భావ ప్రకటన స్వేచ్ఛను అణిచివేస్తున్నదని అన్నారు. ఓయూ విద్యార్థులు గత వారం రోజులుగా ఉద్యమాలను నిర్వహిస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఓయూలో అలజడికి కారణమైన సర్కులర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ పోరాటానికి మేధావులు, జర్నలిస్టులు, ప్రజాస్వామిక వాదులు, రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని కోరారు. ఓయూ ఐక్య విద్యార్థి సంఘాల జేఏసీ నేతలు సుమంత్, జార్జిరెడ్డి (పీడీఎస్‌యూ), జంగిలీ దర్శన్ (డి.బి.ఎస్.ఎ), పెద్దమ రమేష్ ముదిరాజ్ (జీడీ), అనిల్, జంగయ్య, కాటం శివ, బొల్లు నాగరాజు,(బీ.ఆర్.ఎస్.వీ) ఎంఎస్ఎఫ్ నాయకులు మంద రాజు, అజయ్ సామ్రాట్, ఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చాగంటి రాజేష్, ఏఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు సొంపంగి అఖిల్, ఎస్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ కుమార్, డీఎస్‌పీ విద్యార్థి విభాగం ఓ యూ శివ , జేవీఎస్ వంశీ, ఓయూ జేఏసీ నేత జోగు నరేందర్, జార్జి రెడ్డి పీడీ ఎస్‌యూ నేతలు , రుక్మత్ పాషా, వెంకటేష్, అంజి, కోటేశ్వర్,సతీష్, విద్యార్థి నేతలు పాల్గొన్నారు.

పది పరీక్షలకు వేళాయే..


- ఏప్రిల్ 4వరకు పరీక్షల నిర్వహణ
- జిల్లావ్యాప్తంగా 358 ఎగ్జామ్స్ సెంటర్స్ ఏర్పాటు
- హాజరు కానున్న 77,701 విద్యార్థులు
- గంట ముందుగానే కేంద్రాల్లోకి అనుమతి
- మాసీకాఫీంగ్ తావులేకుండా సీసీ కెమెరాలు



ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం

జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశాం. విద్యార్థులను ఉదయం 8.30 గంటల నుంచే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి ఇస్తాం. 9.35 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ సెంటర్‌లోకి అనుమతి ఉండదు. స్మార్ట్ ఫోన్లు, వాచ్‌లు, ఇతర పరికరాలను పరీక్షా కేంద్రంలోకి అనుమతించం. పరీక్షా కేంద్రానికి వచ్చే ముందు ప్రత్యేకంగా హాల్ టికెట్‌తో పాటు పెన్, పెన్సిల్ వంటి ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఉదయం అల్పాహారం తీసుకోవాలి. జవాబు పత్రంలో ప్రతి పేజీపై వారి హాల్ టికెట్ సంఖ్యను తప్పనిసరిగా వేయాలి. విద్యార్థులు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి జిల్లాలో ప్రారంభం కానున్న పదో తరగతి పరీక్షలకు విద్యాశాఖ అధికారులు అంతా సిద్ధం చేశారు. జిల్లా వ్యాప్తంగా 358 పరీక్ష కేంద్రాల్లో 77,701 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్ష విధుల కోసం 4వేలకుపైగా సిబ్బందిని నియమించారు. పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఫర్నిచర్, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్.రోహిణి తెలిపారు. అంతేగాక జిల్లాలోని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా ఇప్పటికే విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు అందేలా ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలోని పరీక్ష కేంద్రానికి ఒకరి చొప్పున మొత్తం 358 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లను నియమించారు. 38 మంది కస్టోడియన్, జాయింట్ కస్టోడియన్‌లతో పాటు 4296 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించనున్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం 14 ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించారు. సకాలంలో పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.

సెంటర్ల వద్ద 144 సెక్షన్ అమలు..

జిల్లాలో విద్యార్థులు మంచి వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకున్నామని, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని డీఈవో రోహిణి తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశామన్నారు. అయితే విద్యార్థులు ఉదయం 8.30 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆమె సూచించారు. 9.35 తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించమని చెప్పారు. ఇదిలావుంటే పరీక్షలు జరగనున్న 358 కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును నియమించి..144 సెక్షన్ పక్కాగా అమలు చేయనున్నారు. పరీక్ష సమయంలో జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు తెరవకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాలకు సీఎస్‌లు, డీఎస్‌లు మినహా ఇతర సిబ్బంది, ఇన్విజిలేటర్లు సైతం సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకూడదు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. కాగా వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రాల్లో వైద్యసిబ్బందితో పాటు అవసరమైన మందులు, ఓఆర్ఆర్ఎస్ ప్యాకెట్లతో సిద్ధం చేశారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వాటిని తక్షణమే పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖాధికారితో పాటు ఆయా మండల విద్యాధికారులకు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. ఎద్దైనా సమస్య ఉంటే వెంటనే తగు చర్యలు తీసుకుంటారనీ, అందరూ సహకరించి పరీక్షలను విజయవంతం చేయాలని హైదరాబాద్ డీఈవో రోహిణి కోరారు.

హాల్ టికెట్, పాస్ ఉంటేనే ఉచిత ప్రయాణం: ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఇన్‌చార్జి ఖుస్రోషా

ఖాన్ పదో తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా టీఎస్‌ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. నేటి నుంచి ఏప్రిల్ 4 వరకు జరగనున్న టెన్త్ వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల కోసం ఈ ప్రత్యేక బస్సులను నడపనున్నట్టు ఆర్టీసీ గ్రేటర్ హైదరాబాద్ జోన్ ఇన్‌చార్జి ఈడీ ఖుస్రోషాఖాన్ గురువారం తెలిపారు. విద్యార్థులు పరీక్ష సెంటర్లకు వెళ్లేటప్పుడు తిరిగి వచ్చేటప్పుడు ఈ బస్సులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్టు చెప్పారు. అవసరమైన సమాచారాన్ని తెలియజేసేందుకు బస్సు స్టాండ్‌ల వద్ద ఆర్టీసీ అధికారులు, సూపర్‌వైజర్లను పర్యవేక్షణ కోసం నియమించినట్టు ఆయన వివరించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట బస్సుపాసుతోపాటు హాల్ టికెట్లు తీసుకురావాలని సూచించారు. హాల్ టికెట్ మాత్రమే ఉంటే కండక్టర్లు సాధారణ టికెట్‌ను తీసుకుంటారని చెప్పారు. అయితే మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం చేయాలంటే, ఉచిత లేదా రాయితీ బస్సు పాస్ ఉన్నవారు కాంబినేషన్ టికెట్ తీసుకోవాల్సిందేనని, పాస్‌లు ఏవీ లేకుంటే పూర్తి స్థాయిలో టికెట్ తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో మహిళ విద్యార్థులకు జీరో టికెట్ జారీ చేస్తామని ఈడీ తెలిపారు. ఇక విద్యార్థులకు ప్రయాణంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే కోఠి బస్టాండ్-99592 26160, రేతిఫైల్-99592 26154 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కంటోన్మెంట్ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన
- అదనపు నిధులు ఇవ్వాలని కోరిన ఎమ్మెల్యే శ్రీ గణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల నుంచి మంజూరైన రూ.1. కోటి 15 లక్షల వ్యయంతో నిర్మించనున్న రోడ్డు పనులను గురువారం రవాణా శాఖ మంత్రి హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి పొన్నం ప్రభాకర్, శ్రీ గణేష్, జిల్లా కలెక్టర్ అనుదీప్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా ప్రభుత్వం సహకారం అందిస్తుందని వెల్లడించారు. వేసవి నేపథ్యంలో ప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చేందుకు హైదరాబాదు నగర ప్రజా ప్రతినిధులు, జలమండలి అధికారులతో త్వరలోనే సంయుక్త సమావేశాన్ని నిర్వహిస్తామని పేర్కొన్నారు. శ్రీ గణేష్ కోరిన మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు చేస్తున్నట్టు మంత్రి పొన్నం ప్రకటించారు. ఇంకా పదవ తరగతి పరీక్షలు రేపటి నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులు చదువుపై దృష్టి సారించి పరీక్షలు బాగా రాయాలని కోరారు. పరీక్షలు రాయబోయే విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు కూడా చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ జన రంజకమైన ప్రవేశపెట్టినట్టు పేర్కొన్నారు. అయినా రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి ప్రతిపక్షాలు బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర పరిధిలో ఉంటడం, ఈ ప్రాంత అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయించక పోవడంతో ప్రభుత్వ అభివృద్ధి కుంటుపడిందని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కంటోన్మెంట్ అభివృద్ధిపై దృష్టి సారించిందని, కంటోన్మెంట్ అభివృద్ధికి నిధులు కేటాయించిన ముఖ్యమంత్రికి, ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఎండాకాలంలో కంటోన్మెంట్ ప్రాంతంలో నీటి సమస్యను తీర్చడానికి ముఖ్యమంత్రి సహాయంతో జీహెచ్‌ఎంసీ, వాటర్ బోర్డ్ 5.9 ఎంజీడీ ఉన్న వాటర్ సప్లైని 6.9కి పెంచినా సరైన స్టోరేజ్, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ లేదని, డిఫెన్స్ సివిల్ ఏవియేషన్ భూములలో పేదలకు పట్టాలు ఇప్పించాలని, మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చడానికి, స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేక ట్రైనింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రిని ఎమ్మెల్యే కోరారు. కంటోన్మెంట్‌ను ఆదర్శ కంటోన్మెంట్ తీర్చిదిద్దటమే తన లక్ష్యమని శ్రీ గణేష్ చెప్పారు. కార్యక్రమంలో కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా, బోర్డ్ జాయింట్ సీఈఓ పల్లవి ఇంకా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్ సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-ఓయూ

మెదక్ జిల్లాకు చెందిన రామ గౌడ్ గుండె సమస్యపై పద్మావతి హాస్పిటల్‌లో చికిత్స పొందారు. ఈ సందర్భంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో రామ గౌడ్‌కి అందజేశారు. ఈ సందర్భంగా. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి పెట్టి, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు సహాయం అందజేయడం జరుగుతోంది. ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు మరింత మందికి అందేలా కృషి చేస్తాం. ముఖ్యంగా ఆరోగ్య సమస్యల తో బాధపడుతున్న పేదలకు అవసర మైన సమయంలో తగిన సహాయం చేయడానికి ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.

[redacted]

హామీలను ఎప్పుడు అమలు చేస్తారు

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారని, ప్రజలు ఎదురు చూస్తున్నారని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం సికింద్రాబాద్ తహశీల్దార్ పరిధిలో 37 చెక్కులలో 20 కళ్యాణ లక్ష్మీ, 17 షాదీ ముబారక్, అమీర్‌పేట్ తహశీల్దార్ పరిధిలో 15 మందికి కళ్యాణ లక్ష్మి క్రింద చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల కోసం వచ్చిన పలువురు లబ్దిదారులు తులం బంగారం ఎప్పుడు ఇస్తారు. సారూ.. అని అధికారులను ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటినా ఇప్పటి వరకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల వెంట ఇస్తామన్న తులం బంగారం హామీ అమలుకు నోచుకోలేదని, లబ్దిదారులు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు 2500 రూపాయల ఆర్థిక సహాయం కూడా అమలు కావడం లేదన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని, లేకుంటే ప్రజల నుంచి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున వ్యతిరేకత ఎదురు కానున్నదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు కొలన్ లక్ష్మి బాల్ రెడ్డి, కుర్మ హేమలత, మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, సికింద్రాబాద్ తహశీల్దార్ పాండు నాయక్, అమీర్‌పేట్ తహశీల్దార్ కార్యాలయ అధికారులు కిరణ్ కుమార్, కుమార స్వామి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, అత్తిలి శ్రీనివాస్ గౌడ్, హన్మంతరావు, వెంకటేషన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, నాయకులు ప్రేమ్ కుమార్, శేఖర్, లక్ష్మీపతి, కూతురు నర్సింహ, రాజేష్ ముదిరాజ్, ఆంజనేయులు, మహేష్ యాదవ్, బలరాం, జమీర్, నోమాన్, వనం శ్రీనివాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

వాస్తవానికి దూరంగా రాష్ట్ర బడ్జెట్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉన్నదని, అది తూతూ బడ్జెట్ అని తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం సికింద్రాబాద్‌లోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ క్రింద లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. గత ఏడాది బడ్జెట్‌లో ప్రకటించిన నిధులలో ఎంత మేర ఖర్చు పెట్టారో కూడా ప్రజలకు స్పష్టం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలనే కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో పొందుపర్చడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేస్తున్నట్టు గత బడ్జెట్‌లో కూడా ప్రకటించారని, ఎక్కడ ఇచ్చారో చూపిస్తారా అని ప్రశ్నించారు. అధికారం కోసం అనేక రకాల హామీలు ఇచ్చి ప్రజలకు లేనిపోని ఆశలు కల్పించారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్నా హామీలు అమలుకు నోచుకోవడం లేదని విమర్శించారు. వరద ముంపు సమస్య పరిష్కారం కోసం నాలాలలో పూడిక తొలగింపు పనులకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇప్పటి వరకు పూడిక తొలగింపు పనులు ప్రారంభించలేదని, ఇంకెప్పుడు చేపడతారని ప్రశ్నించారు. హైదరాబాద్ నగరంలో విద్యుత్ కోతలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్రాగునీటికి కటకట ఏర్పడిందని, ట్యాంకర్‌లే దిక్కు అన్నట్టుగా పరిస్థితి మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రభుత్వం ఊక దంపుడు ప్రసంగాలను మానుకోవాలని హితవు పలికారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని చెప్పారు.

సమాజ హితం, కుటుంబ శ్రేయస్సు కోరే వారు ఆదర్శవంతులే..

- డా. గజరావు భూపాల్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తీవ్ర తల గాయాలు ప్రమాదాలను తగ్గించేందుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు అరేటే హాస్పిటల్స్ వరల్డ్ హెడ్ ఇంజ్యూరీ డే అవగాహన దినోత్సవం సందర్భంగా 'తలసేమి కోసం ముందుచూపు హెల్మెట్ ధరిస్తే ప్రాణాలు దక్కుతాయనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమాజహితం కోరుతూ రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే తల గాయాలను నివారించడానికి హెల్మెట్ ధరించడం ఎంతో అవసరమని తెలియజేస్తూ.. ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. అవహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డా. గజరావు భూపాల్ హాజరై మాట్లాడారు. ట్రాఫిక్ పోలీసులు రోడ్డు భద్రతను ఎలా నిర్ధారించగలరో వివరించారు. సమాజ హితం, కుటుంబ శ్రేయస్సు కోరే వారు ఆదర్శవంతులేనని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి హెల్మెట్ ధరించడం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే మంచి అలవాటుగా మార్చుకోవాలని ఆయన సూచించారు. మెడికల్ డైరెక్టర్ అండ్ క్రిటికల్ కేర్ హెడ్ డాక్టర్ పవన్ కుమార్ 'మా ఆస్పత్రి అత్యాధునిక సౌకర్యాలతో తల గాయాల చికిత్స చేయగలుగుతున్నట్టు వివరిస్తూ, అసలు గాయాలు జరగకుండా ఉండటమే మా ప్రాధాన్య లక్ష్యం,హెల్మెట్ ధరించడం అత్యంత అవసరమనీ ప్రజలంతా మంచి నాణ్యత గల హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. అరేటే హాస్పిటల్స్ చైర్మెన్ డాక్టర్ విజయేందర్ రెడ్డి, ప్రజాసేవలో ఎప్పుడూ ముందుంటాం. తలసేమి కోసం ముందుచూపు కార్యక్రమం రోడ్డు భద్రతపై ప్రజల్లో మార్పు తీసుకురావాలనే మా దృఢ నిశ్చయానికి నిదర్శనమనీ హెల్మెట్ ధరించకపోవడం వల్లే అనేక తల గాయాలు సంభవిస్తున్నాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని అవగాహన కార్యక్రమాల ద్వారా భద్రతా సంస్కృతిని ప్రోత్సహిస్తామని చెప్పారు. న్యూరోసర్జరీ విభాగాధిపతి డాక్టర్ రామకృష్ణ చౌధరి వై, మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలు తీవ్రమైన తల గాయాలకు ప్రధాన కారణంగా మారాయనీ హెల్మెట్ ధరించడం ద్వారా చాలా ప్రమాదాలను నివారించవచ్చున్నారు. ద్విచక్ర వాహనదారులు, పిల్లియన్ రైడర్లు (ప్రయాణికులు) తమ భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సీనియర్ న్యూరోసర్జన్ డాక్టర్ రవీశ్ సుంకర మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల కారణంగా జరిగే తల గాయాలు జీవితాన్ని మారుస్తాయనీ ముఖ్యంగా, స్కూటీ వాహకులు, పిల్లియన్ రైడర్లు, మహిళలు, పిల్లలు, డెలివరీ ఎగ్జిక్యూటివ్స్ లాంటి వారు ఎక్కువ ప్రమాదానికి గురవుతున్నరాని అందుకే, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాల్సిన అవసరం ఎంతో ఉందాని సూచించారు.

ఫ్లై ఓవర్ పనులను పూర్తి చేయాలని సీపీఐ(ఎం) పాదయాత్ర



నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నారాపల్లి ఫ్లైఓవర్ పనులను త్వరగా పూర్తి చేయాలని సీపీఐ(ఎం) మేడ్చల్ -మల్కాజిగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 22న చెంగిచెర్ల నుండి ఉప్పల్ చౌరస్తా వరకు పాదయాత్ర చేపట్టనున్నట్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి పి. సత్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పాదయాత్రను సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రారంభిస్తారని తెలిపారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి శంకుస్థాన చేసి ఏడేండ్లు గడుస్తున్నా ఫ్లై ఓవర్ పనులకు మోక్షం లభించడం లేదని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే ఫ్లై ఓవర్ పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాదయాత్ర చేపడుతున్నట్టు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ సంస్థపై ఒత్తిడి తెచ్చి ఫ్లై ఓవర్ పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ పాదయాత్రలో ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎలివేటెడ్ కారిడార్ భూ నిర్వాసితులతో గ్రామసభ



నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని పాత ఐటీఐ గ్రౌండ్‌లో సిద్ధార్థ వినాయక విద్యా నికేతన్ కళాశాలలో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం, భూ సేకరణ, పునరావాస, పునర్ ఉపాధి కల్పన కోసం అల్వాల్, లోతుకుంట వాసులతో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మనోహర్, అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి, ఎస్డీసీ శంకర్, ఎమ్మార్వో రాములు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, స్వామి గ్రామసభ నిర్వహించారు.తాము కోల్పోతున్న భూమి వివరాలు, వారి ఫిర్యాదులను ప్రభుత్వానికి తెలియజేయాలని అధికారులు సూచించారు. నిర్వాసితులకు న్యాయం చేసే బాధ్యత ప్రభుత్వానికి ఉంటుందని, భయపడాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. నిర్వాసితులకు న్యాయం చేసేందుకు అధికారులు తోడుంటారని భరోసానిచ్చారు.

సీఎంఆర్ఎఫ్‌ను వినియోగించుకోవాలి



- మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి
- లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

ముఖ్యమంత్రి సహాయ నిధిని అర్హులైన అందరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బోయిన్ పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన నలుగురు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. వైష్ణవ దేవికి రూ. 14వేలు, కిరణ్ లోయకు రూ.60 వేలు, శ్రీదేవికి రూ.6 వేలు, ఎలోన్‌కు రూ.36 వేల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనీల్, తదితరులున్నారు.

అభివృద్ధికి మారుపేరు చిల్కానగర్ డివిజన్

- ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత
- కోటి రూపాయాలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-ఉప్పల్

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి మారుపేరుగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీత అన్నారు. గురవవారం చిల్కానగర్ డివిజన్‌లో కోటి రూపాయలతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. బ్యాంక్ కాలనీలో సుమారు రూ.80 లక్షలతో స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణపురి, ఇందిరా నగర్ కాలనీలో నూతన బోరు మోటార్ పనులకు, హైకోర్టు కాలనీ నుండి కావేరి నగర్ కల్వర్టు వరకు మేజర్ నాలా డిసిల్టింగ్ పనులను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్‌లో అటు బస్తీలలో కాలనీలలో అన్ని ప్రాంతాల అభివృద్ధి సమానంగా జరుపుతున్నామని తెలిపారు.

డివిజన్‌లో మౌలిక సదుపాయాలు, స్ట్రాం వాటర్ డ్రైన్ పైప్ లైన్లు, సీసీ రోడ్లు, ఓపెన్ జిమ్‌లు, సీవరేజ్ లైన్లు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ప్రతినిత్యం కాలనీల్లో, బస్తీలలో అధికారులతో కలిసి పర్యటిస్తూ డివిజన్‌లోని 80 శాతం పనులను పూర్తి చేశారని అభినందించారు. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్‌లో ఎమ్మెల్యే సహకారంతో పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి అన్ని ప్రాంతాలకు సమానంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, బీఆర్ఎస్ నాయకులు, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు, తదితరులున్నారు.



దాబాను ప్రారంభించిన మైనంపల్లి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బండ చెరువు సాయిబాబా టెంపుల్ ఎదురుగా టీపీసీగల్లి దాబాను బుధవారం రాత్రి మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దినేష్ రెడ్డి, మహేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కందాడి అంజిరెడ్డి, ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ మల్కాజిగిరి బీ బ్లాక్ అధ్యక్షులు వెంకటేష్ యాదవ్, బీకే శ్రీనివాస్, వినోద్ యాదవ్, సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్ ముదిరాజ్, ఆగమయ్య, రామచందర్, బాబు, సత్యనారాయణ, ఫరీద్, తదితరులున్నారు.

పేదలను ఆదుకోవడంలో ముందుండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-ఉప్పల్

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో ముందుండాలని, సేవే లక్ష్యంగా నాయకులు నడవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చిల్కానగర్ డివిజన్ కుమ్మరి కుంటకి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త విజయ కుమారుడికి ఇంజనీరింగ్ చదువు నిమిత్తం బీఆర్ఎస్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చేతుల మీదుగా



ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజలకు సేవ చేయాలని, మానవసేవే- మాధవసేవా అని, నిత్యం చిల్కానగర్ డివిజను ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలకు సేవ చేసే గుణం మంచి మనసున్న నాయకుడు అని గుడి మధుసూధన్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలుకనగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉద్యమకారులు మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

రేపు సీపీఐ(ఎం) పాదయాత్ర



నవతెలంగాణ - పోచారం

పోచారం మున్సిపల్ పరిధిలో నార పల్లి మేడిపల్లి ఉప్పల్ ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో చెంగిచెర్ల చౌరస్తా నుండి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు 22వ తేదీన 9 గంటలకు పాదయాత్ర చేస్తున్నట్టు సీపీఐ(ఎం) ఘట్కేసర్ మండల నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్.సబిత గురువారం తెలిపారు. పాదయాత్రను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ప్రారంభిస్తారని తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నారపల్లి మేడిపల్లి ఉప్పల్ ఫ్లై ఓవర్ పనులు 2018 జూలైలో ప్రారంభించారని, 2020 జూలై నాటికి పూర్తి చేయాల్సిన పనులు ఏండ్లు గడిచినా 40శాతం పనులే పూర్తయ్యాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పనులు పూర్తి కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. తక్షణమే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సర్వే ఎన్యుమరేటర్లకు ఇన్సెంటివ్ చెల్లించండి



నవతెలంగాణ-ఉప్పల్

సమగ్ర కుటుంబ సర్వేలో పని చేసిన ఎన్యూమరేటర్లకు ఇన్సెంటివ్ ఇవ్వాలని గురువారం అంగన్వాడీ ఉద్యోగులు ఉప్పల్ జీహెచ్ఎంసీ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళనకు సీఐటీయూ ఉప్పల్ కార్యదర్శి జె. వెంకన్న మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు కృష్ణ ప్రియ, నాగమణితో కలిసి మాట్లాడుతూ.. పని చేయించుకొని డబ్బులు ఇవ్వకుంటే తమ కుటుంబ పోషణ ఎలా గడువాలని ప్రశ్నించారు. ఇన్సెంటివ్ ఇవ్వకపోతే పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. సమగ్ర కుటుంబ సర్వే చేసి మూడు నెలలు పూర్తయినా నేటికీ ఇన్సెంటివ్ ఎన్యూమరేటర్ల ఖాతాలో పడలేదన్నారు. పగలు, రాత్రి అని తేడా లేకుండా పని చేయించుకున్న అధికారులు ఇన్సెంటివ్ అడిగితే తమకు తెలియదని, పైనుంచి రాలేదని మభ్యపెట్టే మాటలు చెబుతున్నారని మండిపడ్డారు. సర్వే చేయించుకున్నప్పుడు ఇన్సెంటివ్ ఇప్పించాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇన్సెంటివ్ ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఫర్హాన, ప్రేమలత, నీరజ, కవిత, చంద్రకళ, సంతోష్, వాణి, వనజ, వసంత, పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు అందజేయాలి



నవతెలంగాణ-చర్లపల్లి

పారిశుధ్య కార్మికులకు త్వరగా సేఫ్టీ కిట్లను అందజేయాలని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులను ఆదేశించారు. గురువారం పారిశుధ్యంపై నాచారం వార్డు కార్యాలయం అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రంజాన్ పండుగను పురస్కరించుకొని నాచారం డివిజన్‌లోని తొమ్మిది మసీదుల వద్ద రంజాన్ మాసం అంతా పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఎర్రగుంటలోని ఈద్గా, శ్మశాన వాటికలు పండుగలోపు శుభ్రపరచాలని ఆదేశించారు. కార్మికుల సేఫ్టీ కిట్లు ఇప్పటివరకు ఇవ్వలేదని తెలియజే యడంతో తొందరలో సేఫ్టీ కిట్లు అందజేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులు ఎక్కడా పనిచేయడం లేదని, వారు పని చేయని పక్షంలో వారిని వేరే ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కాప్రా సర్కిల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుదర్శన్, జవాన్లు, ఎస్ఎఫ్ఏలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన



నవతెలంగాణ-కాప్రా

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని ఇంద్రానగర్ కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డిలు గురువారం పరిశీలించారు. అనంతరం ప్రభుదాస్ మాట్లాడుతూ.. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ కాలనీ ప్రజలకు త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రూప, ఏఈ లింగరావు, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాలనీవాసులు దుర్గారెడ్డి, పూస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



నవతెలంగాణ-కాప్రా

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీ ఆమోదం తెలిపిన సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్‌రెడ్డి పిలుపు మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని ఏఎస్‌రావునగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు గురువారం ఈసీఐఎల్ చౌరస్తాలో సంబురాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లు పెంపు చారిత్రాత్మకమైనదని తెలిపారు. అంతకుముందు బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మా జ్యోతిరావు పూలే చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి, బాణా సంచా కాల్చారు.

కాంగ్రెస్‌తోనే 30 ఏండ్ల కల నెరవేరింది



- కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

నవతెలంగాణ - చర్లపల్లి

30 ఏండ్ల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపు రేవంత్ రెడ్డితోనే సాధ్యమైందని కార్పొరేటర్ బొంతు శ్రీదేవియాదవ్ అన్నారు. సీఎం బడుగు, బలహీన వర్గాల ఆత్మబంధువు అని అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల 42 శాతం పెంపు బిల్లులకు ఆమోదం తెలుపడాన్ని హర్షిస్తూ గురువారం చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ బస్టాండ్ దగ్గర అరుంధతి కాలనీలో డా.బిఆర్.అంబేద్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. తర్వాత మిఠాయిలు పంపిణీ చేసి, బాణా సంచ పేల్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బీసీలకు విద్య, ఉద్యోగ రంగాలలో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డితో సహా నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, విద్యార్థి నాయకులు, ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ఆలోచనలు ఆత్మపరిశీలన చేసుకొని ముందుకు సాగితే ఆరోగ్యకరమైన జీవితం



నవతెలంగాణ - పోచారం

మన ఆలోచనలను నిత్యం ఆత్మ పరిశీలన చేసుకొని ముందుకు సాగినప్పుడే ఆరోగ్యకరమైన జీవితాన్ని పొందగలమని క్లీనికల్ సైకాలజిస్ట్ శిల్పా పన్నాల అన్నారు. గురువారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో అడ్వాన్స్‌డ్ సైకాలజీకల్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా సౌజన్యంతో అంతర్జాతీయ హాప్పినెస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిధిగా ఆమె హాజరై మాట్లాడుతూ ఆనందంగా ఉండడం అనేది ఒక సైన్స్ అని, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ దానిని అంగీకరించకపోయినా సమాజంలో కలిసి ఉండాలని సూచించారు. మనతో పాటు చుట్టూ ఉన్నవాళ్ళు ఆనందంగా ఉన్నప్పుడే మనం ఆనందంగా ఉండగలమన్నారు. మనకు నచ్చిన విషయమైనా, నచ్చని విషయమైనా స్పష్టంగా చెప్పగలగాలని పేర్కొన్నారు. అంతకుముందు మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మహిపతీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మానసిక ఆరోగ్యమే విజయానికి తోడ్పాటునిస్తుందని, ఆనందం మన చేతిలోనే ఉంటుందన్నారు. అనంతరం హెచ్ఓడీ విష్ణు వందన మాట్లాడుతూ మేనేజ్మెంట్ విద్యార్థులు నైపుణ్యత పెంపొందించుకోవడానికి సైకాలజీ ఎంతో ఉపయోగపడుతుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వాన్స్‌డ్ సైకాలజీ కల్ సర్వీసెస్ ఆఫ్ ఇండియా సభ్యులు మహిపతీ గాయత్రీ, కె. ప్రీతం, ఫ్యాకల్టీ కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటలకు శుభాకాంక్షల వెల్లువ



నవతెలంగాణ - చర్లపల్లి

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా నాచారం డివిజన్ బీజేపీ శ్రేణులు శామీర్‌పేట్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి, ఉప్పల్ మహిళ కన్వీనర్ అనితపద్మారెడ్డి, నాయకులు మల్కా ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు నవీన్ కుమార్, రవికాంత్, ప్రతాప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బాలు, వరలక్ష్మి ఆనంద్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ ఈసీఐఎల్ క్రాస్‌రోడ్డు సాయిబాబా దేవాలయం దగ్గర బీజేపీ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మర్రి మోహన్ రెడ్డి, కె.రమేష్ యాదవ్, రజనీకాంత్ రెడ్డి, రాంసాగర్ కిషోర్‌చారి, సీతారామరెడ్డి, పుష్పలత, పృథ్వీ శ్రీహరి, నందు, తదితరులున్నారు. -నవతెలంగాణ,కాప్రా

మహిళలకు కుట్టు మెషిన్లు పంపిణీ



నవతెలంగాణ-కాప్రా

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌కు చెందిన మహిళలకు ఎంపీ ఈటల చేతుల మీదగా నాలుగో డివిజన్ అధ్యక్ష లు రామ్ ప్రదీప్ ఇప్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బ్రహ్మాచారి, వెంకన్న గౌడ్, నర్సింగ్, బాలరాజ్, సాయి పవన్, డివిజన్ నాయకులు మురళీచారి, చంద్రశేఖర్, మురళి, క్రాంతి, ప్రవీణ్ గౌడ్, యాదగిరి, జాన్, అజయ్, భాను, పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లో నాయకులు సత్యనారాయణ, బాబు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని నేరేడ్‌మెట్ డివిజన్ కార్పొరేటర్ కొత్తపల్లి మీనా ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం నేరేడ్ మెట్, ఆర్‌కేపురంలోని ఆర్.ఎస్.ఎస్. సంచారి స్కూల్, ఆశా కిరణ్ అనాథ పిల్లల ఆశ్రమంలోని పిల్లలకు బిర్యానీ ప్యాకెట్లు, పండ్లను పంచి పెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈటల నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న కాలంలో రాజకీయంగా ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, బీజేపీ నేరేడ్ మెట్ డివిజన్ అధ్యక్షులు ఆదిత్య, సత్యనారాయణ, పరమేష్, సుధాకర్, శ్యామ్, శర్మ, అకారం సాయి, తపస్ జైన్, కిట్టు, పాల్గొన్నారు.



మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

నవతెలంగాణ-అల్వాల్

అల్వాల్‌లోని మచ్చ బొల్లారం డివిజన్‌లోని ప్రేమ్ నగర్ కాలనీ, సూర్య కాలనీ, హరిజన బస్తీలలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యను పరిష్కరించడానికి కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జలమండలి డీజీఎం సాంబయ్య, డీఈ రఘు విగ్నేష్, ఇతర అధికారులతో కలిసి ప్రేమ్ నగర్ కాలనీలో సందర్శించారు. అనంతరం కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ మాట్లాడుతూ.. కాలనీలో మురుగునీరు నిల్వ ఉండటం వల్ల దుర్గంధం, దోమల బెడద తీవ్రంగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైల్వే ట్రాక్ పక్కన మురుగునీరు తొలగించేందుకు రైల్వే అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్, దేవేందర్, రాములు, షేక్ గౌస్, ఇసాక్, అక్రమ్, షఫీ, మహమూద్, శ్రీనివాస్, చోటా గౌస్ తదితరులు పాల్గొన్నారు.



భవనం పైనుంచి దూకి మహిళ ఆత్మహత్య



నవతెలంగాణ-పేట్ బషీరాబాద్

భవనం పైనుంచి దూకి మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పేట్ బాషీరాబాద్ పరిధిలోని పైప్ లైన్ రోడ్ లోని అంబుష్ బర్గ్ అపార్ట్‌మెంట్ బిల్డింగ్ పైనుంచి దూకి శాంత కుమారి వయస్సు (40) సం॥ రాలు అనే మహిళ అనారోగ్య సమస్యలను తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. అదే అపార్ట్‌మెంట్‌లో ఆమె భర్త శ్రీనివాస్ వాచ్మెన్‌గా పనిచేస్తున్నాడు. శాంత కుమారి ఇండ్లల్లో పనిచేసుకుంటూ జీవనం సాగిం చేవారు. ఈ దంపతులు ఐదు సంవత్సరాల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రావులపల్లికి చెందిన వారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోలన్ హన్మంత్ రెడ్డి కుమారుడు కోలన్ వెంకట్ రామ్ రెడ్డి వివాహ విందు బుధవారం రాత్రి జేఆర్‌సీ కన్వెన్షన్ జూబ్లీహిల్స్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన వధూవరులను తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు ఎమ్మెల్యేలు, ఎంపీలు,ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేయాలి

- 24న ఇందిరా పార్కు వద్ద ధర్నా
- తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణ



నవతెలంగాన-సిటీబ్యూరో

మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ ప్రకారం రూ.10 వేలు అమలు చేయాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ (సీఐటీయూ) మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ ఎదుట తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి ప్రేమలత అధ్య క్షతన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికులకు 10 నెలల వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారని, హామీ అమలు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు, 3 నెలల వేతన బకాయిలు ఉన్నాయని, బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. వంటకు అవసరమైన గ్యాస్‌ను ప్రతి పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలని, గుర్తింపు కార్డులు ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 24న ఇందిరా పార్క్ (హైదరాబాద్) వద్ద ధర్నాల్లో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.10 వేల వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి 15 నెలలు కావస్తు న్నా నేటికీ అమలు లేదన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణలో పనిచేస్తున్న మహిళ లంతా అట్టడుగు వర్గాలకు చెందినవారు అని, వారి కిచ్చే వేతనం చాలా తక్కువ అని, అది కూడా నెలల తరబడి పెండింగ్‌లో ఉంటుంది అని తెలిపారు. 2025 మార్చి బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా కార్మికుల వేతనం పెంపు కోసం బడ్జెట్ కేటా యించి ఎన్నికల హామీ ప్రకారం ప్రతి కార్మికురాలికి రూ.10 వేలు వారి వ్యక్తిగత ఖాతాలో వేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు, 3 నెలల నుంచి వేతనాలు బకాయిలున్నాయని తెలిపారు. ఒకపక్క వారానికి 3 కోడిగుడ్లు పెట్టాలని కార్మికులను అధికారులు ఒత్తిడి చేస్తున్నారని, ప్రభుత్వం గుడ్డుకిచ్చే బడ్జెట్‌తో రెండు గుడ్లు కూడా రావు అని, 3 గుడ్లు పెట్టాలని, గతంలో పెట్టిన వాటికి 8 నెలల నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉంటే కార్మికులు ఎంతకాలం అప్పులు చేసి పెడతారు అని ప్రశ్నించారు. గుడ్లను అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్నట్టుగా ప్రభుత్వమే నేరుగా పాఠశాలలకు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టరేట్ ఏ ఓ రామ్మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నాలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్. శ్రీనివాస్, మధ్యాహ్న భోజన యూనియన్ జిల్లా నాయకులు విజయ లక్ష్మి, భాగ్య, మంజుల, మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పది పరీక్షలు

- బాలానగర్ మండల పరిధిలో 11పరీక్షా కేంద్రాలు
- పరీక్షలు రాయనున్న 2340 మంది విద్యార్థులు
- 3 ప్రభుత్వ పాఠశాలలు, 8 ప్రయివేటు పాఠశాలలు, 130 మంది ఇన్విజిలేటర్స్



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని జిలా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో ఆయా పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు వేసవిలో ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాగునీటి సౌకర్యంతో పాటు ఇతరత్రా పరిస్థితులు, సదుపాయాలను అధికారులు పర్యవేక్షించారు. ఉత్తీర్ణతతో పాటు మెరుగైన ఫలితాలు రాబట్టేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో జరిగిన ప్రత్యేక కార్యాచరణ ముగియడంతో చివరగా విద్యార్థులకు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి ప్రశ్నాపత్రాలు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా బాలానగర్ మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలకు జరుగుతున్న ఏర్పాట్లను మండల విద్యాధికారి హరిచంర్ పర్యవేక్షించారు. నేటి నుంచి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బాలానగర్ మండల పరిధిలో 11 పరీక్షా కేంద్రాలు, 2340 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. అందులో 3 ప్రభుత్వ పాఠశాలలు, 8 ప్రయివేటు పాఠశాలు, 130 మంది ఇన్విజిలేటర్స్ ఉన్నారు.

బాలానగర్ పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశాం..



బాలానగర్ మండలంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి, ఆందోళనకు గురికా కుండా పరీ క్ష కేంద్రాలకు ముందుగానే చేరుకోవాలి. ఎక్కడైనా ఏదైనా ఇబ్బంది ఉంటే మా దృష్టికి తీసుకురండి. వెంటనే ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

-బాలానగర్ మండల విద్యాధికారి హరిచందర్

ఇంటి తాళాలు పగలగొట్టి చోరీ..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గాజుల రామారం వీనస్ ఎన్ క్లేవ్ లోనే ఓ ఇంట్లో భారీ చోరీ జరిగింది. జాఫర్ మియ్య రంజాన్ మాసం సం దర్భంగా కుటుంబ సభ్యులతో కర్నూలులోని బంధువుల ఇంటికి వెళ్లి వచ్చా డు. ఇంటి తాళం పగలగొట్టి సుమారు 25 తులాల బంగారం, 80 తులాల వెండి, రూ.15 వేల నగదు దొంగలించినట్టు సూరారం పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

నేటి నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కుత్బుల్లాపూర్ ఎంఈఓ ఒక ప్రకటనలో తెలిపారు. కుత్బుల్లాపూర్ లో 53 సెంటర్లు ఏర్పాటు చేశామని , మొత్తం 12672 మంది 10వ తరగతి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఎగ్జామ్స్ సెంటర్‌కు గంట ముందు చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్ష ప్రారంభమైన తర్వాత 5 నిమిషాల వరకు సడలింపు ఉంటుందన్నారు. 5 నిమిషాలు దాటితే ఎట్టి పరిస్థితిలో లోనికి అనుమతించమని సూచించారు.

పొంగి పొర్లుతున్న మురుగు నీరు

- ఫిర్యాదులపై స్పందించని అధికారులు
- అధికారుల అలసత్వంపై దీనబంధు కాలనీ వాసుల అసహనం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని, దీనబంధు కాలనీ రోడ్ నంబర్ 17 ఆనుకుని దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, పాపిరెడ్డి నగర్, వెళ్లే ప్రధాన రహదారిలో డ్రయినేజీ సమస్యలతో స్థానికులు వాహన దారులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాలనీ రోడ్లపై మురుగు నీరు ప్రవహిస్తుండటంతో, ప్రజలు అనారోగ్యాల బారీన పడి ఆస్పత్రుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి నెలకొంది. కాలనీ వాసులు ఈ సమస్య గురించి హైదరాబాద్ మెట్రో పాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు అధికారులకు పలుమార్లు తెలియజేశారు. ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీంతో కాలనీవాసులు అధికారుల నిర్లక్ష్యంపై ఆవేదన వ్యక్తం చేశారు. డ్రయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో నివాసితులు పందులు, దోమలు, ఈగలతో సహవాసం చేయాల్సిన దుస్థితి నెలకొంది. చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు ప్రతి ఇంట్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలుతున్నాయి. అదే రోడ్డులో ఉన్న పాఠశాల ముందు ఈ డ్రయినేజీ నీరు ప్రవహిస్తూ ఉండడం వలన విద్యార్థులకు విషజ్వరాలు సోకి వారి ఆరోగ్య పరిస్థితి విషమించే ప్రమాదం ఉంది. కావున, సంబం ధిత అధికారులు తక్షణం స్పందించి, డ్రయినేజీ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం

- సీపీఐ(ఎం) బాచుపల్లి మండల కార్యదర్శి బి.వెంకటరామయ్య



నవతెలంగాణ-నిజాంపేట్

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించడం ద్వారా మాత్రమే మల్లు స్వరాజ్యంకి ఘన నివాళులు అని బాచుపల్లి మండల సీపీఐ(ఎం) కార్యదర్శి బి.వెంకట రామయ్య అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని పురస్కరించుకొని బాచుపల్లి మండలం ప్రగతి నగర్‌లోని సుందరయ్య భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ నైజాం పాలన అంతం కోసం, భూమి కోసం, భుక్తి,విముక్తి కోసం ఆనాడు జరిగిన సాయిధ పోరాటంలో మల్లు స్వరాజ్యం పాత్ర అమోఘమని ఆయన కొనియాడారు. ఆమె స్ఫూర్తితో మహిళలు ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బాల వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, ఎస్.బాలాపూర్, గోవింద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు వేయడంలో ఎందుకు నిర్లక్ష్యం



- స్థానికుల నిరసన

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శివనగర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభమై నెలలు అవుతున్న వేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానిక కార్పొరేటర్ కొలుకుల జగన్ అధికారుల పనితీరుపై ధ్వజం ఎత్తారు. పనులను త్వరగా పూర్తి చేయాలని నాలుగైదు పర్యాయాలు సంబంధిత అధికారులు డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి, ఈఈ, డిఈ, ఏఈలకు సూచించారు. జరిగే అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు పనులను జరగకుండా ఆపాలని కొంతమంది అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫోన్‌లు చేసి నిలిపివేయాలని ఒత్తిడి చేస్తున్నారని అధికారులు, కార్పొరేటర్‌కు తెలిపారు. సంబంధిత అధికారులు అధికార పార్టీ నాయకుల మాటలు కాకుండా స్థానిక ప్రజల సౌకర్యార్థం తక్షణమే స్పందించి సీసీ రోడ్డు పనులు ప్రారంభించాలని ఆదేశించారు. లేనిపక్షంలో జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివనగర్ అధ్యక్షులు నాగరాజు, స్థానికులు డాక్టర్ విట్టల్, భాస్కర్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రజల దాహార్తిని తీరుస్తాయి

- విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గా ప్రసాద్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

చలి వేంద్రాలు ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎంతగానో దోహదపడుతాయని విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, దుర్గా ప్రసాద్‌లు అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలోస్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా, విద్యార్థులకు, ఉద్యోగులకు, తాగు నీటి కోసం ఇబ్బందులు కలగకుండా రెండు స్థలాల్లో చలివేంద్రాలు ఎర్పాటు చేశారు. జెఎన్‌టీయూ ప్రధాన ద్వారం దగ్గరలో ఒకటి, స్పందన బ్లాక్ వద్ద మరొక చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎండలు విపరీతంగా పెరిగినందువల్ల విద్యార్థులు మంచినీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. విశ్వవిద్యాలయంలో చాలా భవనాల్లో మంచినీటి సదుపాయం లేకపోవడం కారణంగా విద్యార్థులు ఉద్యోగులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని దృష్టిలో ఉంచుకొని మరియు విశ్వవిద్యాలయానికి వివిధ పనులకు వస్తున్న వారికి సైతం తాగునీరు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వవిద్యాలయ అధికారులు సైతం గత కొద్ది సంవత్సరాలుగా మరమ్మత్తులకు నోచుకోని తాగునీటి ప్లాంటును రిపేర్ చేయించాలన్నారు. ప్రతి బిల్డింగ్‌లో ప్రతి ఫ్లోర్లో తాగు నీటి సదుపాయం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దుర్గాప్రసాద్, సాగర్ నాయక్, నితిన్ కుమార్, సంతోష్ కుమార్, భాను ప్రకాష్ నాయక్, హరినాథ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భవిత విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ..

- కూకట్‌పల్లి భవిత ఐఈఆర్‌పీ దేదీప్య



నవతెలంగాణ-కూకట్‌పల్లి

భవిత విద్యార్థులకు సహాయ ఉపకరణాల పంపిణీ అభినందనీయమని కూకట్‌పల్లి భవిత ఐఈఆర్‌పీ దేదీప్య అన్నారు. వికలాంగుల సేవ విశ్వమానవ సేవ అంటూ సమగ్ర శిక్ష తెలంగాణ, జిల్లా విద్యా శాఖ మేడ్చల్ మల్కాజిగిరి, ఏఎల్ఎంసీఓ వారి ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల మల్కాజిగిరిలో, వికలాంగ విద్యార్థు లకు సహాయ ఉపకరణాలు, వినికిడి యంత్రం, వీల్ చైర్, రోలెటర్ వంటి పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి విజయ కుమారి పాల్గొన్నారు. ఈ శిబిరానికి, కూకట్‌పల్లి భవిత కేంద్రం నుంచి సైతం 18 మంది వికలాంగ విద్యార్థులు పాల్గొన్నారని ఐఈఆర్‌పీ ఉపాధ్యాయురాలు దేదీప్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగ విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా సమగ్ర శిక్ష తెలంగాణ విద్యా శాఖ, అలాగే ఆర్టిఫీషియల్ లింబ్స్ మాను ఫాక్చరర్స్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా వారు సహృదయంతో భవిత విద్యార్థులకు సహాయ ఉపకరణాలు పంపిణీ చేయడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం కూకట్‌పల్లి మండలం నుంచి 18 మంది పిల్లలు ఈ అవకాశాన్ని విని యోగించుకున్నందుకు కూకట్‌పల్లి మండల విద్యాధికారి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ రవీందర్ రాజు, ఐఎస్ఓ అయ్యన్న, మల్కాజిగిరి ఎంఈఓ సురేష్, వివిధ మండలాల ఐఈఆర్‌పీలు ప్రత్యేక అధ్యాయులు పాల్గొన్నారు.

కాగితాల్లో అంకెలు పెంచుడు ఖర్చుల్లో తుంచుడు

- చేవెళ్ల డిక్లరేషన్‌కు చెల్లు చీటీ
- అటకెక్కిన అంబేద్కర్ అభయ హస్తం
- కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలపీర్



నవతెలంగాణ-నిజాంపేట

రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు పెంచుడు ఖర్చులు తుంచుడు లాగా తయారైందని కేవీపీఎస్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి నాగనిగళ్ళ బాలాపీరు విమర్శించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మూడు లక్షల 4,965 కోట్ల రూపాయలతో ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ప్రవేశపెట్టిన బడ్జెట్లో రూ.40, 231,61,80 కోట్ల తో ఎస్సీ.ఎస్.డి.ఎఫ్ కింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని, ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగ లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ లో అంబేద్కర్ అభయ హస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయి స్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేక పోయిందని విమర్శించారు. ప్రకటించిన బడ్జెట్‌ను సవరించి దళితుల జనాభా దామా షా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



- కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మండు వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడం కోసం దాతలు స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్‌లోని అలవి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలివేంద్రాల ఏర్పాటుతో ప్రజల దాహార్తిని తీర్చడం ఎంతో పుణ్యఫలమని,చలివేంద్రాల ఏర్పాటుకు పలు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆదర్శ నగర్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, సౌభాగ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు సురేందర్ రెడ్డి, నాయకులు రవీందర్ గుప్తా, మహిళ నాయకురాలు అరుణ పాల్, నిర్వాహకులు డాక్టర్ చంద్రశేఖర్, అలవి హాస్పిటల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నాయకుల సంబరాలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లు ఆమోదించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు నియోజకవర్గ మున్సిపల్ సర్కిల్ అంబేద్కర్ ప్రాంగణం ముందు బాణాసంచా పేల్చి మిఠాయిలు తిని సంబరాలు జరు పుకున్నారు. అలాగే అమరవీరులకు పూలమాలలు వేసి, వారి ప్రాణ త్యాగాలు వృధా కాలేవని కొనియాడారు. ఈ ఉద్య మంలో ఎందరో అమరులయ్యారని వారికి ఈ రిజర్వేషన్లు అంకితం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీ ఎస్ మేడ్చల్ జిల్లా అధికార ప్రతినిధి సిలువేరు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ, జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, జిల్లా మాదిగ మహిళా సమాఖ్య నడిమి దొడ్డి సలోమి ఉన్నారు.

సైబర్ నేరాలపై పుస్తకావిష్కరణ..

నవతెలంగాణ-పేట్ బషీరాబాద్

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో సైబర్ ఆర్థిక నేరాలపై, మోసాల తీరు అని ఆదర్శ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు వారు 20 రకాల ఆర్థిక నేరాలు చేసే విధానము, తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ పుస్తకాన్ని ముద్రించి గురువారం పేట్ బషీరాబాద్ సీఐ విజయవర్ధన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ పుస్తకాలన్ని పోలీస్ స్టేషన్‌లో రిసెప్షన్‌లో ఉంచి పిటీషనర్లకు అవగాహన కల్పించే విధంగా పంపిణీ చేయనున్నట్టు సీఐ విజయవర్ధన్ తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

- జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జీడిమెట్ల ఎస్‌హెచ్‌ఓ గడ్డం మల్లేష్ అన్నారు. గురువారం ది ఆదర్శ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆర్థిక నేరగాల విధానం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి " సైబర్ ఆర్థిక నేరగాళ్ల మోసాల తీరు "అనే పుస్తకాన్ని మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గతంలో దొంగలు ఇండ్లలో చొరబడి ధనం దోచుకొని వెళ్లేవారని, ప్రస్తుతం మోసగాళ్లు సైబర్ నేరాలు ద్వారా ప్రజల ధనాన్ని దోచుకుంటున్నారని చెప్పారు.

బోర్ వేసినందుకు రూ.10వేలు జరిమానా



నవతెలంగాణ-హయత్‌నగర్

అక్రమంగా బోర్ వేసినందుకు గాను ఓ యజమానికి రూ.10వేలు జరిమానా వేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. గురువారం బిగ్ బజార్ వెనుక ఉన్న ఓ హెూటల్ లో భవన యజమాని అయిన విద్యా సాగర్ రెడ్డి.. రెవెన్యూ అనుమతి లేకుండా బోర్ వేస్తున్నందున పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే సరూర్‌నగర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సహదేవ రెడ్డి ఘటనాస్థలానికి చేరుకొని రూ.10వేలు జరిమానా వేసినట్టు తెలిపారు.

చెరువు ప్రక్షాళనకు శ్రీకారం చుట్టిన 'హైడ్రా'



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్‌లోని మాసాబ్ చెరువు పరిరక్షణకు హైడ్రా చర్యలు మొదలు పెట్టింది. చెరువు ఎఫ్టీఎల్ పరిధి సర్వే నెంబర్ 137లో అక్రమంగా వేసిన రోడ్డును గురువారం హైడ్రా అధికారులు తొలగించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్ డిపార్ట్‌మెంట్ల పర్యవేక్షణలో జేసీబీల సాయంతో చెరువులో నింపిన మట్టిని తరలించారు. తుర్కయంజాల్‌లోని మాసాబ్‌చెరువు అన్యాక్రాంతమవుతోందని, చెరువు ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా మట్టిని నింపి చెరబడుతున్నారంటూ ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అసెంబ్లీలో లేవనెత్తిన విషయం తెలిసిందే. దీంతో కదిలిన హైడ్రా యంత్రాంగం చెరువులో వేసిన రోడ్డును, మట్టిని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. హైడ్రా చర్యల పట్ల స్థానిక ప్రజలు, చెరువు పరిరక్షణ సమితి నేతలు హర్షం వ్యక్తం చేశారు.

'చలో పార్లమెంట్, చలో ఇందిరా పార్క్‌ను విజయవంతం చేయండి'



నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

రవాణా రంగం సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో పార్లమెంటు, చలో ఇందిరా పార్క్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేటు రోడ్డు రవాణా ట్రాన్స్‌పోర్టు వర్కర్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కడారి రాములు విజ్ఞప్తి చేశారు. కొత్తపేట చౌరస్తా వద్ద గురువారం చలో పార్లమెంటు, చలో ఇందిరా పార్క్ కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాన్ని సరూర్ నగర్ సర్కిల్ సీఐటీయూ నేత మల్లెపాక వీరయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నేతలు కడారి రాములు, మల్లెపాక వీరయ్యలు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలే శరణ్యమని అన్నారు. ఈ నెల 24న దేశ వ్యాప్తంగా చేపట్టిన చలో పార్లమెంటును, ఈ నెల 21న చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రవాణా రంగాన్ని రక్షించుకునేందుకు కార్మికులు వేల సంఖ్యలో కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. రవాణా రంగం కార్మికులు ఆటో, కారు, డీసీఎం, లారీ, ట్రాలీ, మినీ డీసీఎం, టాటా ఏసీ, ట్రాక్టర్, అంబులెన్స్, స్కూల్ బస్సులు, ట్రక్కు, వరికోత మిషన్లు, జేసీబీ, బోరు బండ్లు, టూరిస్ట్ బస్సులు, ఆర్టిసి అద్దె బస్సులు, క్లీనర్లు, డ్రైవర్‌లు, మెకానిక్‌లు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. నిత్యావసర సరుకుల ధరలు నింగిని తాకుతున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలు మాత్రం తగ్గడం లేదన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న రవాణా రంగంపై కేంద్రం ప్రభుత్వ వైఖరి దారుణంగా ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నేతలు సిఎచ్ వెంకన్న, జగదీష్, మహేష్ గౌడ్, శీను, ఇస్తాల్, వెంకటేష్ గౌడ్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ, రవాణా రంగాన్ని రక్షించుకుందాం : సీఐటీయు

నవతెలంగాణ-హయత్‌నగర్



ఆర్టీసీ, రవాణా రంగాన్ని రక్షించుకుందామని సీఐటీయు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు కీసరి నర్సిరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ రవాణా రంగంలో ఆటో, టాక్సీ, లారీ, ప్రైవేట్ బస్సు, ఆర్టీసీ ఆర్టీసీలను తీవ్ర సంక్షోభంలోకి నెట్టింది కేంద్ర ప్రభుత్వం అని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఈ దుస్థితికి కారణం అని అన్నారు. పరిస్థితులు మారాలంటే ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.. అందుకే ఈ నెల 24న చలో పార్లమెంటు పిలుపుని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం తదితర డిమాండ్లపై హయత్ నగర్ డిపో వద్ద చలో పార్లమెంటు పోస్టర్ ఆవిష్కరించి.. కరపత్రాలను పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో AIRTWF వర్కింగ్ కమిటీ మెంబెర్ రవీందర్ రెడ్డి, TSRTC SWF రాష్ట్ర కార్యదర్శి జి ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మున్సిపల్ కార్మికులకు రాజకీయ శిక్షణా తరగతులు'



నవతెలంగాణ-చంపాపేట్

జీహెచ్ఎంసీ ఎంప్లాయిస్ యూనియన్ హైదరాబాద్ సౌత్ కమిటీ సీఐటీయూ ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సంతోష్ నగర్ ఆఫీస్‌లో మున్సిపల్ కార్మికులకు గురువారం రాజకీయ శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పద్మశ్రీ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి శోభన్ టీచర్లుగా వ్యవహరిస్తూ.. ప్రస్తుత రాజకీయాలు, శ్రమ దోపిడిపై బోధించారు. తర్వాత వారు మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మికులను శ్రమదోపిడికి గురి చేస్తుందని అన్నారు. అదేవిధంగా కొత్త కొత్త చట్టాలు తీసుకువచ్చి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ఈఎస్ఐలో జరుగుతున్న అవకతవకలను అరికట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప.. జీహెచ్ఎంసీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల జీవితాలు మాత్రం మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం. శ్రవణ్ కుమార్, అధ్యక్షులు మీనా, సహాయ కార్యదర్శి ఎస్. కిషన్, ఉపాధ్యక్షులు వి.రాంకుమార్ నాయక్, సీఐటీయూ సీనియర్ నాయకులు బాలు నాయక్, జీహెచ్ఎంసీ మున్సిపాల్ కార్మికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలి

ట్రాన్స్‌పోర్టు కమిటీ అధ్యక్షులు కోటయ్య

నవతెలంగాణ-చంపాపేట్

ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని ట్రాన్స్‌పోర్టు కమిటీ అధ్యక్షులు ఎల్ కోటయ్య అన్నారు. ఈ మేరకు గురువారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాకుత్‌పురా నియోజకవర్గం సైదాబాదులో ఉన్న ఆటో డ్రైవర్లకు న్యాయం చేయాలన్నారు. సైదాబాద్ మండలం పరిధిలో సైదాబాద్, సింగరేణి కాలనీల్లో తదితర బస్తీల్లో వేలాదిమంది ఆటోరంగంపై జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. డ్రైవర్లందరూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, దానికి తోడు ఇంటి అద్దెలు, పిల్లల స్కూల్ ఫీజులు, కుటుంబ పోషణ, పెరిగిన పెట్రోలు, డీజిల్ ధరలతో వారు సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన చార్జీలకు అనుగుణంగా ప్రభుత్వం మీటర్ చార్జీలు పెంచలేదని అన్నారు. 11 సంవత్సరాల నుంచి ఆటో మీటర్ చార్జీలు పెరగకపోవడం ఒకవైపు అయితే..ఓలా, ఉబర్, రాపిడో లాంటి ప్రైవేటు సంస్థలు మరొకవైపు ఆటో డ్రైవర్లను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. వీటికి తోడు మహాలక్ష్మి స్కీం కూడా ఆటో డ్రైవర్లను చాలా ఇబ్బందుల్లోకి నెట్టివేసిందని వెల్లడించారు. ఈ క్రమంలో ఆటో డ్రైవర్ల సమస్యలను గుర్తించి.. వాటిని పరిష్కరించేందుకు ఆర్థిక సహాయం, నిన్న పెట్టినటువంటి బడ్జెట్లో నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ ఆటో డ్రైవర్సు తిరుపతి, ప్రకాష్, బిక్షం రెడ్డి, కృష్ణ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

పాసు బుక్కులు ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ - అబ్దుల్లాపూర్‌మెట్

అనాజ్‌పూర్ గ్రామ రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని గ్రామ పంచాయతీ ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య మాట్లాడుతూ అనాజీపూర్ గ్రామ పంచాయతీకి చెందిన 125 మంది భూ బాధితులకు పాసు బుక్కులు ఇప్పించేందుకు గ్రామ సభలో తీర్మానం చేయించాలని గ్రామపంచాయతీ కార్యదర్శికి గురువారం వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. రైతులకు పాసు బుక్కులు ఇవ్వకపోతే ఇక ముందు పాసు బుక్కులు ఇచ్చేంత వరకు భూ బాధితులతో కలిసి ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఇక్కడికి వచ్చే అధికారులను, ప్రజా ప్రతినిధులను, వివిధ పార్టీల చెందిన నాయకులను ప్రజాస్వామ్య బద్ధంగా అడ్డుకొని న్యాయం కోసం పోరాడుతామన్నారు. గ్రామ రైతులకు న్యాయం చేయని నాయకులు గ్రామానికి రావద్దని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగేందుకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించి పట్టా పాస్ బుక్కులు ఇప్పించడానికి ముందుకు రావాలన్నారు. ఈ ధర్నాలో స్థానిక నాయకులు బిక్షపతి గౌడ్, వర్కాల బాలరాజ్, ముత్యాలు, రాములు, వెంకటేష్, బాలరాజ్, జంగయ్య, భూ బాధితులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



ఇద్దరు యువకులు అదృశ్యం



నవతెలంగాణ-హయత్‌నగర్

ఇద్దరు యువకులు అదృశ్యమైన ఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హనుమాన్‌నగర్ కాలనీ, పెద్ద అంబర్‌పేటకు చెందిన షేక్ బాబా.. ఈ నెల 17న ఇంటి నుండి బయటకు వెళ్లాడు. తర్వాత అతని ఫోన్ స్విచాఫ్ వచ్చింది. వెంటనే షేక్ బాబా గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, తన స్నేహితుల దగ్గర, బంధువుల దగ్గర వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదని అతని బంధువులు హయత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. కాకినాడ జిల్లాకు చెందిన బిశెట్టి సుజయ్ నికేష్.. అన్నపూర్ణ లారీ సర్వీస్ ఆఫీస్, లక్ష్మారెడ్డి పాలెం, హయత్ నగర్‌లో బంధువుల ఇంటి వద్ద పడుకొని లేచి చూసేసరికి ఇంట్లో కనిపించలేదు. చుట్టుపక్కల ప్రాంతాలలో, తన సొంతూరు దగ్గర, బంధువుల దగ్గర వెతికినా ఎటువంటి ఆచూకీ లభించలేదని అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నాగోల్

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను గురువారం నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం, ఉదయపు వాకర్స్ టీంల ఆధ్వర్యంలో రాక్ టౌన్ జిమ్ పార్క్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల సురేంద్రనాథ్ యాదవ్..వాకర్స్ టీంలో సీనియర్ జనార్ధన్‌తో కేకు కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో రాక్ టౌన్ అధ్యక్షులు ఎర్ర వినోద్ రెడ్డి, సెక్రటరీ జైపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, సంజీవ రెడ్డి, లక్ష్మణ్, భీమిడి వెంకట్ రెడ్డి, బద్దం భాస్కర్ రెడ్డి, పల్వాయి సంజీవ రెడ్డి, రమేష్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, దినేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-దిల్‌సుఖ్‌నగర్



చైతన్యపురి డివిజన్‌లో మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మలిదశ ఉద్యమ నేత, బీజేపీ సీనియర్ నాయకుడు కుంట్లూరు వెంకటేష్ గౌడ్, డివిజన్ బీజేపీ నేతలు కృష్ణ, సుమన్, శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాతృదేవోభవ అనాథ ఆశ్రమాన్ని సందర్శించిన లేడీ అఘోరీ నాగసాధు



3నవతెలంగాణ- బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్‌గుల్ గ్రామంలోని మాతృదేవోభవ అనాథ ఆశ్రమంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకొని లేడీ అఘోరి నాగసాధు గురువారం ఆ ఆశ్రమాన్ని సందర్శించారు. తర్వాత ఆశ్రమంలోని సహస్ర లింగేశ్వరస్వామి దివ్యక్షేత్రంలో పూజలు నిర్వహించి.. ఆశ్రమంలో మానసిక వికలాంగుల బాగోగులను తెలుసుకున్నారు. ఆశ్రమ వాసుల సహాయార్థం క్వింటా బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు గిరి మాట్లాడుతూ మానసిక వికలాంగులకు సేవ చేయడం భగవంతుని సేవతో సమానమన్నారు.



పెన్షనర్లకు మెడ్ ఫ్లాష్ యాప్ వినియోగంపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో హెల్త్ కార్డు కలిగిన ఉద్యోగులు, పెన్షనర్లకు సులభతరమైన ఆరోగ్య సేవలు అందించడానికి రూపొందించిన మెడ్ ఫ్లాష్ అప్లికేషన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇప్పటికే ఉద్యోగులకు దీనిపై అవగాహన కల్పించగా.. తాజాగా పెన్షనర్లకు సైతం అప్లికేషన్ వినియోగం గురించి తెలియజేశారు. ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ.. బోర్డు ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం ఈ యాప్ తీసుకొచ్చామన్నారు. వైద్య సేవల కోసం ఆస్పత్రుల చుట్టూ తిరగకుండా యాప్ ద్వారా సేవలు పొందే అవకాశం కల్పించామని చెప్పారు. ఎమర్జెన్సీ సమయంలో యాప్‌ను ఉపయోగించి అంబులెన్స్ సేవలు సైతం పొందవచ్చన్నారు. ఈ యాప్ రూపొందించిన వారిని ఈడీ ప్రశంసించారు. దాదాపు వంద మందికిపైగా పెన్షనర్లు పాల్గొన్నారు. వారందరి ఫోన్లలో యాప్ ఇన్ స్టాల్ చేసి ఎలా వినియోగించాలో తెలిపారు. ఈ యాప్‌ను ఎండీ అశోక్ రెడ్డి ఈ నెల 10వ తేదీన లాంఛనంగా ప్రారంభించారు. హెల్త్ కార్డులు ఉన్న ఉద్యోగులకు ఇలాంటి క్యాష్ లెస్ సర్వీస్ అందించడం దేశంలోనే మొదటి సారి కావడం విశేషం. జలమండలిలో ఉద్యోగులు, పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్స్ దాదాపు 6685 మంది ఉన్నారు. వీరితో పాటు వీరి మీద ఆధారపడిన వారందరు.. దీని ద్వారా సంవత్సరానికి రూ.3లక్షల వరకు ఉచిత సేవలను పొందవచ్చు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ప్రావిడెన్స్ ఇండియా ఇన్సూరెన్స్ బ్రోకింగ్ కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెండ్ జ్యోతి బాల, పెన్షనర్లు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను సక్రమంగా చేపట్టాలి

- 10వ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కమిషనర్ సరస్వతి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

ప్రభుత్వ ఆదేశాల మేరకు పదవ తరగతి పరీక్షా కేంద్రాలను బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి గురువారం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పరీక్షలకు వచ్చే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగవద్దని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి సూచించారు. అదేవిధంగా అన్ని పరీక్షా కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో ఫాగింగ్, బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలని సిబ్బందికి ఆదేశించారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు తమ ఇంటి పన్ను సకాలంలో చెల్లించి.. అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రత్యేక టీము ద్వారా మీ ఇంటి వద్దకే రావడం జరుగుతుందని తెలిపారు. మీరు ఆన్లైన్ ద్వారా గాని మీ ఇంటికి వద్దకు వచ్చే టీం ద్వారా గాని మీ యొక్క ఇంటి పనులను చెల్లించవలసిందిగా కోరారు. ఏబీసీ.యానిమల్ బర్త్ కేర్ సెంటర్‌ని కూడా కమిషనర్ పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ వి.యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రానూ నాయక్ స్ఫూర్తితో పోరాడుదాం



- గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు

నవతెలంగాణ-చంపాపేట్

తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులోని రవీంద్ర నాయక్ నగర్‌లో గురువారం ఎం. బాలు నాయక్ అధ్యక్షతన రానూ నాయక్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తర్వాత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మనం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.ధర్మ నాయక్, ఆర్. శ్రీరాం నాయక్‌లు మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం మహోన్నతంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచితంగా పోరాడిన యోధుడు కామ్రేడ్ రానూ నాయక్ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల డిక్లరేషన్ మేనిఫెస్టో పేరుతో గిరిజనులకు ఇచ్చిన 15 హామీల అమలు కోసం రానూ నాయక్ స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు. సమ్మక్క, సారక్క పేరుతో ప్రతి గిరిజన గూడెం, తండాల గ్రామపంచాయతీలకు 25 లక్షల రూపాయలు ప్రత్యేక నిధులు ఇస్తామని, అంబేద్కర్ అభయ హస్తం కింద ప్రతి గిరిజన కుటుంబానికి 12 లక్షల ఉచిత రుణం, మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికి ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన 5 ఐటిడిఏ లను ఏర్పాటు చేస్తామన్న హామీలు ఇచ్చారు కానీ..ఇంతవరకు నెరవేర్చలేదని ఆరోపించారు. ట్రై కార్ సంస్థ ద్వారా రాష్ట్రంలో 30 వేల మంది గిరిజన యువకులకు 219 కోట్ల రూపాయల రుణాలను చెల్లించకుండా రద్దు చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గిరిజనుల జనాభా నిష్పత్తి ప్రకారం సబ్ ప్లాన్‌కు నిధులు కేటాయించకుండా మోసం చేశాయన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అటవీ, పోడు భూములను సాగు చేస్తున్న గిరిజనుల భూములను అంబానీ, అదానీ లాంటి కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులను సైతం కాలరాస్తూ అటవీ సంరక్షణ నియమాలు 2023పేరుతో చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. దీనివలన దేశంలో లక్షలాదిమంది గిరిజన కుటుంబాలు బలవంతంగా అడవుల నుండి గెంటివేయబడతారని ఆందోళన వ్యక్తం చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాలకు అతీతంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాతాన్ని అవమానపరిచే విధంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు చరిత్రను వక్రీకరిస్తూ రెండు మతాలకు మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించడం అమరవీరులను, సాయుధ పోరాటాన్ని అవమానపరచడమేనని అన్నారు.

కామ్రేడ్ రానూ నాయక్ లాంటి పోరాట యోధుని చరిత్ర భావితరాలకు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో మ్యూజియంతో పాటు ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం హైదరాబాద్ సౌత్ జిల్లా అధ్యక్షులు రామ్ కుమార్ నాయక్, రవీంద్ర నాయక్ నగర్ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు ఆంగోత్ కృష్ణా నాయక్, శంకర్ నాయక్, చిన్నా శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో నేతన్నలకు మొండి చెయ్యి



గాంధీ విగ్రహానికి వినతి

నవతెలంగాణ-హయత్‌నగర్

చేనేత, పవర్లూమ్ పరిశ్రమకు, కార్మికుల అభివృద్ధి కోసం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేవలం 371 కోట్లు కేటాయించి.. చేనేతకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చేయి చూపించిందని కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ రాష్ట్ర వ్యాప్తంగా నిరీక్షణకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మన్సూరాబాద్ డిజన్ పరిధిలోని సహారా స్టేట్స్ మొదటి గేటు వద్ద ఉన్న గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ చేనేత, పవర్లూమ్ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వాటికి నిధులను కేటాయిస్తామని, రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న సిరిసిల్ల, వరంగల్, మల్యాపూర్, గుండ్ల పోచంపల్లి టెక్స్టైల్ పార్కుల అభివృద్ధితోపాటు కొత్తగా జగిత్యాల, నారాయణపేట, భువనగిరిలో మెగా పవర్లూమ్ క్లస్టర్ ఏర్పాటు, ప్రభుత్వ రంగ సంస్థలకు కావలసిన వస్త్రాలను మన రాష్ట్రంలోని కార్మిక ద్వారా ఉత్పత్తి చేయిస్తామని, చేనేత, పవర్ లూమ్ పరికరాలను 90 శాతం సబ్సిడీపై అందిస్తామని, చేనేత ఉత్పత్తులను ఈ కామర్స్ లతో అనుసంధానం చేస్తామని, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చేర్చి నేతన్నలకు హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇచ్చిన అన్ని హామీలు అమలు కావాలంటే 2000 కోట్ల రూపాయలు కేటాయించాల్సిన ప్రభుత్వం.. ఈ బడ్జెట్లో 371 కోట్ల రూపాయలను మాత్రమే కేటాయించి ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. 371 కోట్ల రూపాయల కొద్దిపాటి బడ్జెట్తో ఏ విధంగా ఇచ్చిన హామీలను అమలు చేస్తారో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ చేనేత కార్మిక సంఘం వైపు నుండి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన పోరాట కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసనలో రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్కాల చంద్ర శేఖర్, సహారా నాయకులు పెంటయ్య, శేఖరయ్య, గజం శ్రీశైలం, వల్లకాటి వెంకటేష్, గుండు గోవర్ధన్, చెరుపల్లి రవి కుమార్, తీరందాస్ జయ వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

టీబీపై అవగాహన కార్యక్రమం : డాక్టర్ కరుణాకర్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రపంచ టీబి దినోత్సవ సందర్భంగా గ్లెనిగర్ల్స్ అవేర్ హాస్పిటల్‌లో గురువారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు హాస్పిటల్ సీఓఓ డాక్టర్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ దరుపల్లి రాజశేఖర్ రెడ్డి మరియు చీఫ్ పాల్మోనాలజిస్ట్ డాక్టర్ సుధీర్ ప్రసాద్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశం టీబీ రహిత దేశంగా మారాలంటే 2025 టీబిని అంతం చేయగలం అనే నినాదంతో మనం అందరం కలిసి టీబిని నిర్మూలించగలమని తెలిపారు. టీబి అనేది ప్రపంచంలో అత్యంత భయంకరమైన వ్యాధి అని, ప్రపంచ వ్యాప్తంగా టీబి కేసులో ఎక్కువగా నమోదు అవుతున్నాయన్నారు. దీనికి చాలా జాగ్రత్తలు వహించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం డాక్టర్ సుధీర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఇన్ఫెక్షన్ వ్యాధిగా తయారైందని, 2023లో 1.25 మిలియన్ల టీబితో మరణించారని గుర్తుచేశారు. 2023లో 10.8 మిలియన్ల మంది టీబి భారినపడ్డారని చెప్పారు. భారతదేశంలో టీబి కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని తెలిపారు. వ్యాధి గురించి ప్రజలకు అవగాహన లేక రోగ నిర్ధారణ లేట్ అవుతుందన్నారు. చికిత్సలో ఆలస్యం జరుగుతుందని, ఇది దేశానికి అనారోగ్యం, మరణాలు మరియు ఆర్థిక భారాన్ని కలిగిస్తుందని తెలిపారు. ముందస్తుగా రోగనిర్ధారణ చేస్తే చికిత్సతో వ్యాధిని నయం చేయొచ్చని, ఈ వ్యాధి ముందస్తు చర్యలతో నివారించవచ్చని తెలిపారు. భారత క్షయ వ్యాధి సంఘం కలంకానికి వ్యతిరేకంగా చర్యనే ప్రచారాన్ని ప్రారంభించింది ఐఎంఏ మరియు టిఏఐ ఈ కలంకానికి ఎదుర్కోవడానికి మరియు మన దేశం నుండి టీబి ని తొలగించడానికి భాగస్వామ్యం కలిగి ఉన్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



6

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

బీసీ బిల్లు ఆమోదంపై న్యాయవాదుల హర్షం

నవతెలంగాణ-సిటీబ్యూరో

రంగారెడ్డి జిల్లా కోర్టులో 42 శాతం బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ అవకాశాల బిల్లు ఆమోదం పొందేలా కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మంత్రుల బృందానికి, అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు ఎమ్మెల్సీలకు రంగారెడ్డి జిల్లా బారో అసోసియేషన్ న్యాయవాదులందరూ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. గురువారం వారు మాట్లాడుతూ "ఈ బిల్లు ఎవరికి వ్యతిరేకం కాదు ఇది న్యాయమైన ధర్మమైన బీసీ సమాజానికి సంబంధించిన వాటా మనమంతా అన్నదమ్ములం మా వాటా మాకు కావాలని అడగడంలో తప్పులేదు తీసుకోవడంలో తప్పులేదు కాబట్టి రాష్ట్రంలో ఆమోదింప చేసిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లు ఈ బిల్లు పార్లమెంట్లో రాష్ట్రంలో లాగా ముక్తకంఠంతో ఆమోదింప చేసే విధంగా కృషి చేయాలి. చేయడానికి సహకరిస్తారని మా న్యాయవాదులు అందరం ఆశిస్తున్నాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బారోసేషన్ ప్రెసిడెంట్ వారి



మిత్ర బృందం మాజీ రంగారెడ్డి జిల్లా కోర్టు జనరల్ సెక్రెటరీ ఐఎల్పిఎ ప్రెసిడెంట్ పొన్నం దేవరాజ్ గౌడ్, జిల్లా రమేష్, బొడ్డు బిక్షపతి గౌడ్, శంకరయ్య, బిక్షమయ్య, బర్ల సునీత, కేరిత్, అనసూయ మొదలగు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT BRI. BANTHOSH MANDALA, B.Tech, P.G.D, CL & IPR AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST. DISPUTE/RA.NO:383 OF 2023

BETWEEN:
M/s. SHATHABDHI CHIT FUND PVT. LTD., Karmanghat, a company registered under the Companies Act. 1956, having its registered Office at H.No. 10-1-81/1/B, the Companies Raghavendra Nagar, Karmanghat, Ranga Reddy District, Telangana State-500079., rep by its Authorised Signatory Sri. Satyanarayana Gande.
.....DISPUTANT

VERSUS

1. Sudhakar Amudha, S/o. A. Lingaiah, R/o. H.No. 2-3-64/10/A/71/72, IInd Floor, Jaiswal Garden, Opp Amberpet Police Station, Amberpet, Hyderabad-500013., Occ: Business, M/s. Santosh Engineering Works.. 24-110/10, IDA Uppal, Hyd-500039.
2. Ravinder Masam, S/o. Late. Yadagiri, R/o. H.No. 18-5-827, Aliyabad, Outside Laldarwaza, Hyderabad-500053., Occ: Record Asst, Emp No. 2529654, 0/0. Secretary Teingana State Legislature, Secretariat,Hyderabad
3. Satyanarayana Kamble, S/o. Ambaji Kamble, R/o. H.No. 2-8-89, Gandhi Satyanarayan Nagar, Near Singar Base, Narayanpet Town & District-509210., and H.No. 15A, Block No. 3, JanapriyaApartments, Karmanghat, Saroornagar, Hyderabad., Occ: Hindi Pandit Gr-1, Emp No. 1741178, O/o. ZPHS Mogiligidda, Farooqnagar Mandal, Ranga Reddy District.
4.Mounika Amudha, D/o. Amudha Sudhakar, R/o. Plot No. 8/28, Indira Reddy Allwyn Colony X Roads, Miyapur, Hyderabad-500049., Occ: Associate, Emp No. 00215779, O/o. Kelly Services India Pvt. Ltd., Unitech Cyber Park, Tower-C, 10th Floor, Hi-Tech City, Hyderabad-500081., and H.No. 2-3-64/1 0/A/7 1/72, IInd Floor, Jaiswal Garden, Opp: Amberpet Police Station, Amberpet, Hyderabad-500013.,
...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs. 4,45,065-00 the same is posted to Date: 29-03-2025 for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, at 12-00 PM. If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.

(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
AdvocatAdvocate/1, ALIVELU NILAYAM,
ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR,
HYDERBAD-59. 98488 72146
COUNSEL FOR THE DISPUTANT

LOST OF PASSPORT

I, RAGHUNATH KOLLALA, S/o.Sri.K. SRIMANNARAYANA, aged about 53 years, Resident of H.No.10-3-32-9/11 5/123, Flat No.203, Taurus Nest Apartments, Near Bharat Petrol Pump, East Maredpally, Nehrunagar, Secunderabad, Telangana State-500 026, I submit that **I lost my Original Passport Bearing No.E8677596, on Dt:10.11.2020** at my Residence Tukaramgate, Secunderabad, while cleaning the house and it was lost
if anybody found Call: 9492975693

IN THE COURT OF HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD I.A.No. 477 OF 2024 IN O.S No. 836 OF 2019

Between:
1). Lake View Minority Community Welfare Society, Regd. No. 3206/2000, Represented by its President, & Others
...Petitioner/Plaintiff

And

Sudarshan Reddy and Others
...Respondents/Defendants

To,
1) Sudarshan Reddy S/o. N. Manik Reddy, Aged about 61 years, Occ: Business,
2) Goverdhan Reddy S/o. N. Manik Reddy, Aged about 66 years, Occ: Business,
3) Madhusudhan Reddy S/o. N. Manik Reddy, Aged about years, Occ: Business,
4). Sujatha Reddy D/o. N. Manik Reddy, W/o. Narender Reddy, Aged about years, Occ: Household, R.No 1 to 4 are R/o. H. No. 8-5-283/184, Madhura Nagar, Saroor Ne R.R. District.
5) M/S. Pride India Pvt. Ltd. Rep. by its CEO, offices 18-14-5, and 18-14-6, G.M. Nagar, Kanchanbagh Phisalbanda, Santosh Nagar, Hyderabad. Corporate office: 8-2-413/1/A, Road No. 4, Bahnarahills, Hyderabad,-34

Sir,
You the Respondent No 1 to 4 are hereby informed that the Petitioner filed the above L.A. Under Order VII Rule 14 (2) R/w Sec 151 CPC for the relief prayed therein. Take notice that the matter stands posted to 11.04.2025. You are required to appear before the Hon'ble court on 11.04.2025. at 10:30 AM with the documentary evidence/counter/objections if any, failing which the matter would be decided in accordance with the law by setting you exparte.

///BY ORDER OF THE HON'BLE COURT///
M/s. MOUNIS ABIDI
Advocates & Associates
#236 'A' Class, New Malakpet,
Hyderabad-5000242
+91-9985172500

IN THE COURT OF THE V ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT HYDERABAD O.S. NO. 592 OF 2025

BETWEEN:
S.Jayalakshmi & Others.
...Plaintiffs

AND

1. The Tahsildar, Khairtabad, Hyderabad.
2. All Concerned.
..Defendants

It is informed to General public that, 1) Smt. Sathiraju Jayalakshmi 2) Sathiraju Siva Kalyan, 3) Sathiraju Vineela all are residents of H.No.101, Home Green Residency, Plot 20, Padmavati Nagar, Khairatabad, Hyderabad- 500004, filed the above suit for declaring themselves as the legal heirs of deceased Late Sri Sathiraju Venkata Chalapathi Rao who expired on 09-10-2024 at Hyderabad to submit before any statutory authority and other official record purpose.
Therefore, the public in general is informed that, the above matter is posted in the above stated court on 03-04-2025 any type of objections in this regard may be file in the above court on or before on 03-04-2025 at 10.30 AM, either in person or through an Advocate.

//By order of the Hon'ble Court.//
Sd/- Asos
Shaik Saleem Basha,
Advocates & Associates.
#Chamber 9, Silver Oak Plaza,
Opp. High Court of Telangana,
Gate No.6, Hyderabad. (T.S.)
Cell: 9246905877

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR ARB. No. 268 OF 2023

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, GANDHI ROAD, Branch, V Ramesh S/o Kanakaiah Aged about 33 Years, R/o. Karimangar.
...Disputant

VERSUS

RAVINDAR KAPURABOINA & Others
1. RAVINDAR KAPURABOINA, S/o. KOMURAIAH, Aged about: 55 years, Occ: DRIVER T.S.R.T.C-I DEPOT, KARIMNAGAR, R/o. H.NO.1-74, GATTIPALLY, KARIMNAGAR, TELANGANA.
2. SRINIVASA RAO PERALA, S/o. BUCHA RAO, Aged about 57 years, Occ: DRIVER GR-I KARIMNAGAR-1, R/o.5-7-159, HOUSING BOARD COLONY, KARIMNAGAR, TELANGANA.
4.MADHU GANDHAM, S/o. LAXMAIAH, Aged about 41 years, Occ: DRIVER GR-II KARIMNAGAR-1 , R/o.H.NO: 21-2-120/1, MARKANDEYA NAGAR, GODAVARIKHANI,PEDDAPALLY, TELANGANA.
5. SANTHOSH KUMAR ALLENKI, S/o. RAMULU, Aged about 40 years, Occ: HOUSE PROPERT M/S.SRI SAI MANIKESHWARI MATHA GENERAL STORES AT HYDERABAD, R/o.H.NO: 14-81/F401, RAGHAVENDRA COLONY, BHEEMARAM GUDA PATANCHERU,HYDERABAD, TELANGANA.
....Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 10-04-2025 for your appearance On that day you have to appear in person at 11.00 A.M . Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

IN THE COURT OF THE HONIBLE VII JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT: HYDERABAD O.S.No. 2638 of 2023

Between:
Canara Bank, Tolichowki Branch, Hyderabad
...Petitioner/Plaintiff

And

Sri Aludasu Sudhakar
....Respondent/Defendant

To
Sri Aludasu Sudhakar S/o Malsoor, aged about 40 years, Occ: Business, R/o H.No.11-128/8/B, Pragathi Nagar, P & T Colony, Near More Super Market, Saroor Nagar, R.R.Dist-500060. PH NO: 9542360142.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of Rs.69,585/- together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person the on 09th April, 2025, at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

//By Order of the Court//
N. Venugopala Rao
Advocate
1-2-234/2/1, PLOT NO.2/P, ROAD NO.4, SRL COLONY,
KOTHAPET, HYDERABAD,
98492 64568

IN THE COURT OF THE HON BLE XXVI ADDL. CHIEF JUDGE C C C AT: HYDERABAD IA.NO.1799 OF 2023 IN O.P.No.1365 OF 2019

Between:
Bijanemula Subbarayudu died as per Lrs wife Bijanemula Rathnalu
....Petitioner

And

Gantasala Saibabu and another
....Respondents

NOTICE

To R-1
Gantasala Saibabu Md Altaf Hussain S/o Md Osman
Age: Major, Occ: Owner cum Drive, R/o H.No Flat No106, Sravani Apts, Yadav Nagar, Malkajgiri, Medchal-Dist.

Please take notice, that the above Petitioner, Bijanemula Subbarayudu died as per Lrs wife Bijanemula Rathnalu filed I.A. No 1799/2023 Sec. 5 of limitation Act. on the above said OP injuries sustained by Petitioner in road accident on 20/04/2019 by TATA ACE bearing No TN 08 FR 2580, at Oravkal P.S Limits, the Hon'ble court was pleased to order notice to your appearance in the above said I A. the same is posted on 25-03-2025 at 10:30AM failing which IA will be decided in your absence.

//By order of the court//
PRAVEEN KUMAR UPPU
M.DHANUJA
ADVOCATES
H.NO:-15-21-85, BALJI NAGAR,
KUKATPALLY, HYDERABAD-72
CELL. 9394834693

IN THE COURT OF HON'BLE VII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD I.A.No. 1 OF 2025 IN O.S No.836 OF 2019

Between:
1). Lake View Minority Community Welfare Society, Regd. No. 3206/2000, Represented by its President, & Others
...Petitioner/Plaintiff

And

Sudarshan Reddy and Others
...Respondents/Defendants

To.
1)Sudarshan Reddy S/o.N.Manik Reddy, Aged about 61 years, Occ: Business,
2) Goverdhan Reddy S/o. N. Manik Reddy, Aged about 66 years, Occ: Business,
3) Madhusudhan Reddy S/o. N. Manik Reddy, Aged about years, Occ: Business,
4). Sujatha Reddy D/o. N. Manik Reddy, W/o. Narender Reddy, Aged about years, Occ: Household, R.No 1 to 4 are R/o. H. No. 8-5-283/184, Madhura Nagar, Saroor Ne R.R. District.
5) M/S. Pride India Pvt. Ltd. Rep. by its CEO, offices 18-14-5, and 18-14-6, G.M. Nagar, Kanchanbagh Phisalbanda, Santosh Nagar, Hyderabad. Corporate office: 8-2-413/1/A, Road No. 4, Bahnarahills, Hyderabad,-34

Sir,
You the Respondent No 1 to 4 are hereby informed that the Petitioner filed the above I.A. Under Sec 38 (2) of Indian Stamp ACT, 1899 R/w Sec 151 CPC for the relief prayed therein. Take notice that the matter stands posted to 11.04.2025. You are required to appear before the Hon'ble court on 11.04.2025. at 10:30 AM with the documentary evidence/counter/objections if any, failing which the matter would be decided in accordance with the law by setting you exparte

///BY ORDER OF THE HON'BLE COURT///
M/s. MOUNIS ABIDI
Advocates & Associates
#236 'A' Class, New Malakpet,
Hyderabad-500024
+91-9985172500

IN THE COURT OF THE HON'BLE XXVI ADDL. CHIEF JUDGE C C C AT: HYDERABAD IA.No.1800 OF 2023 in O.P.No. 1365 OF 2019

Between:
Bijanemula Subbarayudu died as per Lrs wife Bijanemula Rathnalu
....Petitioner

And

Gantasala Saibabu and another
....Respondents

NOTICE

To R-1
Gantasala Saibabu Md Altaf Hussain S/o Md Osman
Age: Major, Occ: Owner cum Drive, R/o H.No Flat No106, Sravani Apts, Yadav Nagar, Malkajgiri, Medchal-Dist.

Please take notice, that the above Petitioner, Bijanemula Subbarayudu died as per Lrs wife Bijanemula Rathnalu filed I.A. No 1800/2023 in the above said OP injuries sustained by Petitioner in road accident on 20/04/2019 by TATA ACE bearing No TN 08 FR 2580, at Oravkal P.S Limits, the Hon'ble court was pleased to order notice to your appearance in the above said I A. the same is posted on 25-03-2025 at 10:30AM failing which IA will be decided in your absence.

//By order of the court//
PRAVEEN KUMAR UPPU
M.DHANUJA
ADVOCATES
H.NO:-15-21-85, BALJI NAGAR,
KUKATPALLY, HYDERABAD-72
CELL. 9394834693.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT, AT: HAYATH NAGAR I.A.No. 459 of 2023 IN O.S.NO. 364 OF 2018

Between
K.Buchi Reddy
...Petitioner/Plaintiff

And

M. Bikshapathi and Others
...Respondents/Defendants

To
Mohd. Faqroodin, S/o.Mohd. Sharfuddin, Aged about 39 Years, Occ: Business, R/o. Abdullapurmet Village and Mandal, Ranga Reddy District, Telangana

Take notice that the Petitioner filed the above suit against the Defendants for Perpetual Injunction and the above suit was dismissed for default for not filing the Chief Affidavit of the Petitioner/Plaintiff. The Petitioner filed a Petition for Restoration and the same is coming for your appearance on 09-04-2025. You are hereby directed to appear before the Hon'ble XIV Junior Civil Judge, Ranga Reddy District at Hayath Nagar either in person or through an Advocate on 09th April, 2025 at 10.30 A.M., failing which the matter will be decided in your absence as per law.

(BY ORDER OF COURT)
Sd/-
M/s. T. Srinath
Y.Ravi Kiran
V. Swapna Advocates,
Hyderabad.

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA: AT HYDERABAD APPEAL SUIT No. 313 of 2024

Between:
Sri. Pavan Kumar Bharadiya Sio Sri, Narayandas Bharadiya Aged 46 Yrs., Occ; Business, R/o H.No. 4-7-721, Esamia Bazar, Hyderabad.
...Appellant

AND

1. Sri. D.A.Srinivas & (11) Others
....Respondents

To
Substituted Service of Summons U/Or. 5 R.19 & 20 C.P.C.
1. Sri. D.A. Srinivas S/o Sri. D.Adikehasvulu Aged 60 Yrs., Occ: Business, R/o 3-6-486, 6th Lane, Himayatnagar, Hyderabad.

Take Notice that the Appellant named herein Sri. Pavan Bharadiya has filed First Appeal against the Judgment and Decree passed in O.S.No. 1249 of 2008 on the file of II Addl District & Sessions Judge, Medchal- Malkajgiri District., dt. 15.04.2024 vide A.S.No. 313 of 2024 on the file of the Hon'ble High Court for the State of Telangana and the Hon'ble Court had directed issue of summons to you by substituted summons by causing publication.
Take Notice that in pursuance of the said order, this Summon is being issued to you. You are hereby directed to take notice that the above Appeal is posted to 09.04.2025 at 10:30 am for your appearance and Counter. You are directed to appear in person or through your duly constituted Attorney on the said date. In case you fail to appear as directed the Hon'ble Court may hear and decide the appeal in your absence exparte. Hence please take notice.

//BY THE ORDER OF THE HON'BLE HIGH COURT FOR THE STATE OF TELANGANA//
Praveen Vyapari
Advocate
'Law Chambers'
4-3-324/1, II & III, Bank Street,
Kothi, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT AT : MEDCHAL O.S. No. 57 OF 2025

Between:
Potturi Satyavathi & others
...Plaintiff

And

The Tahsildar, MRO, Quthbullapur Mandal & another ....Defendants

To
All Concerned.

129-సూరారం డివిజన్ సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి, అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే, ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మెన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక

- **బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ ప్రధాన రహదారిలోని ఎంజె గార్డెన్స్ నందు బీఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన "దావత్-ఇ-ఇఫ్తార్" కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ , బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శంభీపూర్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందులు మతసామరస్యానికి ప్రతీక అన్నారు. మతాలకతీతంగా ఇతరులు ఇఫ్తార్ విందులో పాల్గొనడం సోదరభావాన్ని పెంచి లౌకిక విలువలను కాపాడుతాయని తెలిపారు. ముస్లిం సోదరులు నెలరోజులపాటు అత్యంత కఠిన నియమాలతో ఆ అల్లాను ప్రార్థిస్తారని, అల్లా దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఖర్జూర తినిపిస్తూ ఉపవాసాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో పలు డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ నాయకులు, మతపెద్దలు, మైనార్టీ నాయకులు, మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అక్రమ కుతంత్రాలను ఎండగడతాం..

- **కాంగ్రెస్ ఏ బ్లాక్ కూకట్‌పల్లి ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**



నవతెలంగాణ-బాలానగర్

ఎమ్మెల్యే కృష్ణారావు అక్రమ కుతంత్రాలను ఎండగడతామని కూకట్ పల్లి కాంగ్రెస్ ఏ బ్లాకు ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు.

గత ఎన్నికల సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తానని చెప్పి మోసం చేసింది నీవు కాదా అని ప్రశ్నించారు. వంద పడకల ఆస్పత్రి కట్టిస్తానని చెప్పి మోసం చేశావు అని విస్మరించారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ నిర్మిస్తానని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా.. మూతబడిన ఐడీపీఎల్ ఫ్యాక్టరీలోకి దౌర్జన్యంగా వెళ్లి గుడిసెలు వేసుకుందామని చెప్పి నమ్మించి మోసం చేసింది నీవు కాదా? అమాయక ప్రజలు నీవు చెప్పిన మోస పూరితమైన మాటలు నమ్మి, మోసపోయారాన్నారు. నీ మాటలు నమ్మే కదా ఓట్లు వేసి నిన్ను బలంగా గెలిపించారు. ఇప్పుడు వీళ్లందరి పరిస్థితి ఏంది. వీళ్ళందర్నీ నువ్వు మోసగించినట్లే కదా..!? ఇన్ని మోసాలకు పాల్పడిన నిన్ను మోసగాడు మాధవరం కృష్ణారావు అని ఎందుకు పిలవరాదు..? అంటూ యుగంధర్ రెడ్డి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తీవ్రంగా ఆగ్రహించారు. గురువారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పేద ప్రజలు నివసించే మురికివాడ ప్రాంతాల్లోకి వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నావా అని ఎద్దేవా చేశారు. గత కొన్ని ఏండ్ల క్రితం మాజీ కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటి? ప్రస్తుతం ఇప్పుడు మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచిన నీ ఆర్థిక స్థితిగతుల స్థాయి ఏమిటో..! ఇన్‌కామ్ టాక్స్ డిపార్ట్‌మెంట్ అధికారులకు, ఈడి అధికారులకు మాత్రమే తెలుసునని అన్నారు. కూకట్ పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక కార్యకర్తలు, ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, కూకట్‌పల్లి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మల్లిగారి లక్ష్మయ్య, కూకట్‌పల్లి నియోజకవర్గం ఎస్సీ సెల్ వైస్ చైర్మెన్ మధు మోహన్, గజానంద్, జెల్లా శివా ఉన్నారు.

ఫంక్షన్ హాల్ పనులు త్వరగా పూర్తి చేయాలి



- **కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పీజెఆర్ నగర్‌లో రూ. 2 కోట్ల అంచనావ్యయంతో, నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులను, ఒక కోటి రూపాయల అంచనావ్యయంతో చేపట్టబోయే, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నిర్మాణ పనులలో ప్రహరీ గోడ, ఫంక్షన్ హల్ బేస్మెంట్ నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. పీజేఆర్ నగర్ కాలనీ వాసుల చిరకాల కోరిక త్వరలోనే నెరవేరుతుందని తెలిపారు. అందరికి ఆమోదయోగ్యమైన ఫంక్షన్ హాల్‌ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో నిర్మిస్తామని తెలియచేసారు. ఫంక్షన్ హల్ పేద మధ్య తరగతి ప్రజలకు ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఫంక్షన్ హల్‌లో వివాహాది శుభకార్యాలు, సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్‌లు జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా ఫంక్షన్ హాల్ ఉపయోగపడుతుందని అన్నారు. ఫంక్షన్ హాల్, చిల్డ్రన్ పార్క్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు త్వరలోనే అందు బాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడ్ల శ్రీనివాస్, షౌకత్ అలీ మున్నా, యాదగిరి, పోశెట్టిగౌడ్, శామ్యూల్, మహేష్, బాబు నాయక్, రాము తదితరులు పాల్గొన్నారు.

సాయి బాబా ఆలయంలో కార్పొరేటర్..

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, ఎన్టీఆర్ నగర్‌లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సర్థ్యంలో నిర్మించిన, శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా.. హారతి, పూజాలో పాల్గొన్నారు. అనంతరం కుమరయ్య, సౌందర్య దంపతుల మనవడు అభిరామ్ (విజయ్ కుమార్ గాయత్రి దపంతుల కుమారుడు) జన్మదిన శుభసందర్భంగా.. వారి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నసమరాధన కార్యక్రమాన్ని ప్రారంభించి, భక్తులకు అన్న ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

అదనపు ఇంటి పన్ను రద్దు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట్

అదనపు ఇంటి పన్నును రద్దు చేయాలని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలను వీరేందర్ రెడ్డి, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సాబీర్ అలీకి గురువారం వినతిపత్రం అందించారు. పెంచిన ఇంటి పన్నును తగ్గించి మధ్యతరగతి కుటుంబాలకు సహాయం చేయాలన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ పెంచిన ఇంటి పన్నుల విషయంలో కలెక్టర్‌తో చర్చించి వచ్చే నెల ఏప్రిల్ లోపు సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలను రాజశేఖర్ రెడ్డి, 18వ డివిజన్ వివిధ కాలనీల ప్రజలు ఉన్నారు.

రిచర్, దట్టమైన, రుచికరమైన
పౌడర్ కాన్సంట్రేట్‌ను ప్రారంభించిన రస్న



నవతెలంగాణ-సిటీబ్యూరో

రస్న, ఇప్పుడు వినూత్నమైన కొత్త ఉత్పత్తి 'రస్న రిచ్'ను ప్రవేశపెట్టింది. ఇది కేవలం రుచిలోనే కాదు, గాఢత, రుచిలోనూ అత్యుత్తమమైన పౌడర్ కాంసంట్రేట్. ప్రతి రూ.10 సాచెట్‌తో 3 గ్లాసుల పానీయం తయారు చేయవచ్చు. ప్రతి గ్లాస్ కేవలం రూ.3 మాత్రమే ఖర్చవుతుంది. ఈ సందర్భంగా రస్నా ఇంటర్నేషనల్ గ్రూప్ చైర్మన్ పీరుజు ఖంబట్టా మాట్లాడుతూ "మా కొత్త ఉత్పత్తి భారత వినియోగదారుల ఆశయాలను ప్రతిబింబిస్తుంది. ఇది అంత ర్జాతీయ ప్రమాణాలతో తక్కువ ధరలో అందించబడే ఆత్మనిర్భర్ ఉత్పత్తి. రస్నా ఎప్పుడూ భారతీయ సంప్రదాయాలను, పోషకాహారాన్ని, రుచిని కలిపిన ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రారంభంతో, రస్నా భారత కుటుంబాల్లో తన స్థానాన్ని మరింత బలోపేతం చేస్తూ రూ.20 వేల కోట్ల విలువైన ఫ్రూట్ డ్రింక్స్ మార్కెట్లో ముందడుగు వేస్తోంది" అని అన్నారు.

వడ్డేపల్లి రాంచందర్‌కు వినతి పత్రం అందజేత..



నవతెలంగాణ-బాలానగర్

నేషనల్ ఎస్సీ కమిషన్ మెంబెర్ వడ్డేపల్లి రాంచందర్‌కు రాష్ట్ర కమిటి అధ్యక్షులు కాడారం వినయకుమార్ వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం లోనే 125 అడుగుల అతి పెద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద చెత్త చెదారంతో నిండి వున్నది అలాగే అక్కడ ఉన్నటువంటి మ్యూజియంను తెరిచి సందర్శకులను అను మతించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంగం రాష్ట్ర అధ్యక్షులు కాడారం వినయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు కర్ణనాగరాజు, మాల విద్యావంతుల వేదిక ఫౌండర్ ప్రెసిడెంట్ నిమ్మ బాబురావు, దాసరి లక్ష్మయ్య రాష్ట్ర అధ్యక్షులు సమతా సైనిక్ దళ్, కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, పంజాగుట్ట స్టేట్యూ కమిటీ అధ్యక్షులు పుణ్య భాను ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు, డి. వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో మహిళలు ఆర్థికంగా ఎదగాలి



- **పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్ర రెడ్డి**

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతూ, ఆర్థికంగా స్థిరపడాలని కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి అధ్యక్షుడు ఊట్ల చంద్ర రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా, గురువారం మహిళా గ్రూప్ సభ్యుల సమక్షంలో, శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలోని కమిటీ హాల్లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహిళలను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మహి ళలు కేకులు కట్ చేసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ ఎల్. ఇంద్రసేనా, సిఓ సుజాత, టి.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు మంజుల, పద్మావతి, పాపిరెడ్డి నగర్ ఎస్.ఎల్.ఎఫ్ అధ్యక్షురాలు వి.శోభరాణి, కార్యదర్శి వెంకటలక్ష్మీ కోశాధికారి సౌజన్య, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రెండు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లు, పాలీ క్లినిక్ సీజ్

- **క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ఉల్లంఘన**
- **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ**



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ రెండు ఒక ఫస్ట్ ఎయిడ్, ఒక పాలీ క్లినిక్‌లను సీజ్ చేశారు. క్లినికల్ ఎస్టాబ్లిష‌మెంట్ యాక్ట్ అమలు పర్యవేక్షణలో భాగంగా జగద్గిరి గుట్టలో శివనాగుల శ్రీనివాస్ నిర్వహిస్తున్న హాసిని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను డీఎంఅండ్‌హెచ్‌ఓ బృందం ఆకస్మికంగా తనిఖీ చేసింది. ఈ సందర్భంగా 3 పడకలు, యాంటీబయాటిక్స్, సర్జికల్ ఎక్విప్‌మెంట్, మల్టీ-పారామీటర్ పేషెంట్ మానిటర్స్, బ్లడ్ సాంపిల్ కలెక్షన్ వెక్యుటైనర్స్ వంటి వైద్య పరికరాలు అనధికారంగా వాడుతున్నారని నిర్ధారించారు. అంతేకాక, ఫార్మ్-డీ అర్హత ఉన్న ప్రతీక్ అనే వ్యక్తి నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి అనధికారిగా ఆ క్లినిక్‌ను సందర్శించి, చికిత్సలు అందిస్తున్నట్టు గమనించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా అల్లోపతి మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్టు తేలినందున హాసిని ఫస్ట్ ఎయిడ్ క్లినిక్‌ను సీజ్ చేసి నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.



బాచుపల్లిలోనూ తనిఖీలు

క్లినికల్ ఎష్టాబ్లిష్‌మెంట్ చట్టం ఉల్లంఘనలపై చర్యల్లో భాగంగా డీఎంఅండ్‌హెచ్‌ఓ బృందం బాచుపల్లి వద్ద ఉన్న సహజ పాలీ క్లినిక్, బుచ్చి బాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌ను సీజ్ చేశారు. ఈ క్లినిక్‌ను నమోదును చేయించుకోక పోవడంతో ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగించే విధంగా అనియంత్రిత వైద్య సేవలను అందించడం గుర్తించారు. అధికారిక తనిఖీ సందర్భంగా నిర్వాహకులు నకిలీ జనరల్ ఫిజీషియన్‌గా అవతారమెత్తి, యాంటీబయాటిక్స్ రాయడం, ఇన్యూషన్లు ఇవ్వడం వంటి అనుచిత వైద్య చర్యలు చేపడుతున్నట్టు బయట పడింది. అనుభవం లేని, అర్హత లేని వ్యక్తులతో నడపబడుతుందనే ఆధారంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించగా, చట్టాన్ని ఉల్లంఘిస్తూ, అక్రమంగా అల్లోపతి మందులు అందించడంతో పాటు, ప్రజల జీవితాలను ప్రమాదంలోకి నెడుతున్నట్టు తేలింది. నిర్వాహకులు అక్రమ వైద్య సేవలు కొనసాగించడాన్ని ధవీకరించడంతో సహజ పాలీ క్లినిక్, బుచ్చి బాబు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ క్లినిక్‌ను అధికారికంగా సీజ్ చేసినట్టు డీఎంఅండ్‌హెచ్‌ఓ ఉమాగౌరీ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా ఉప ప్రోగ్రాం అధికారి (క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం) డాక్టర్ వినోద్, డీపీఎంఓ జోసెఫ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ 61వ జన్మదిన సందర్భంగా.. కూకట్‌పల్లి నియోజకవర్గంలో, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కార్యాలయం వద్ద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, సూర్యరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ ర్రావు, మహిళా కార్యకర్తలు తదితరులతో కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావు కేక్ కట్ చేసి ఈటెల రాజేందర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈటెల రాజేందర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన రాజేశ్వర్ రావు బృందం..

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ఈటల రాజేందర్ నివాసానికి బయలుదేరి, ఆయనను కలిసి, పుష్పగుచ్చం ఇచ్చి,



కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్శనపల్లి సూర్యరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సురేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, నియోజకవర్గంలోని వివిధ మోర్చాల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీలో అన్ని రాజకీయ పార్టీల సమావేశాల సమాచారం ఇవ్వాలి

- **జనసేన కూకట్‌పల్లి నాయకులు**



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో నిర్వహించే అన్ని రాజకీయ పార్టీల సమావేశాలకు తమకు కూడా సమాచారం ఇవ్వాలని కోరుతూ కూకట్‌పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గురువారం జిహెచ్‌ఎంసి అసిస్టెంట్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ ఈ నెల 19న జిహెచ్‌ఎంసి ఆఫీస్ లో ఓటర్ల నమోదు , ఓటర్ల తొలగింపు మరియు ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరుతూ (ఈ ఆర్ ఓ)బి .వంశీకృష్ణ అన్ని రాజకీయ పార్టీల తో సమావేశం నిర్వహించారన్నారు. ఈ సమావేశానికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులకు సమాచారము ఇవ్వలేదన్నారు. ఆ సమావేశమునకు జనసేన పార్టీ కూడ ఎన్నికల సంఘం తో గుర్తింపు బడ్డ పార్టీ తమ గుర్తు గాజు గ్లాస్ గుర్తు అని తెలియజేశారు. ఇకపై అన్ని రాజకీయ పార్టీలతో పాటు తమకు కూడా సమాచారం ఇవ్వవలసిందిగ జోనల్ కమిషనర్, ఈ ఆర్‌ఓని కోరారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్లు కొల్లా శంకర్, భోగాది వెంకటేశ్వర రావు ,వేముల మహేష్ ,కాలిగినీడి ప్రసాద్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

మంత్రిని కలిసిన నామినేటెడ్ సభ్యురాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

నామినేటెడ్ సభ్యురాలైన నేపథ్యంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు మొదటిసారిగా వచ్చినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మల్లికార్జున్, నర్మదా దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు చెప్పి పుష్పగుచ్ఛం అందజేశారు.

'తోటి' తెగ అధ్యయనానికి, ఐసీఎస్ఎస్ఆర్ మేజర్ రీసెర్చ్ ప్రాజెక్ట్

- ఓయూ సోషియాలజీ డిపార్ట్ మెంటుకు దక్కిన ప్రాజెక్ట్

నవతెలంగాణ-ఓయూ

అంతరించిపోతున్న గిరిజన తెగలను మల్టీ డిసిప్లినరీ దృక్పథంతో అధ్యయనం చేయడానికి ఓయూ సోషియాలజీ డిపార్ట్‌మెంటును 'తోటి ట్రైబు ఆఫ్ తెలంగాణ స్టేట్ : జియో ఎత్నిక్ ఐడెంటిటీ, డెమో జెనెటిక్ ప్యాటర్న్స్ అండ్ సోషియో ఎకనామిక్ ట్రాన్సఫర్మేషన్' అనే అంశంపై పరిశోధన చేసేందుకు గాను కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ (ఐసీఎస్ఎస్ఆర్- న్యూ ఢిల్లీ) న్యూఢిల్లీ వారు మేజర్ రీసెర్చ్ ప్రాజెక్టును ఎంపిక చేశారు. రెండేండ్ల కాల పరిమితికి గాను రూ.30 లక్షల విలువైన మేజర్ రీసర్చ్ ప్రాజెక్టును ఓయూ సోషియాలజీ డిపార్ట్ మెంటుకు ఐసీఎస్ఎస్ఆర్ మంజూరు చేసింది. ఈ మేజర్ రీసర్చ్ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకులుగా (ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్) సోషియాలజీ డిపార్ట్‌మెంటు బీవోఎస్ చైర్మెన్‌గా పని చేస్తున్న డాక్టర్ రామ్ షఫర్డ్ భీనవేని, సహ పరిశోధకులుగా(కో ఇన్వెస్టిగేటర్) ఓయూ సోషియాలజీ డిపార్ట్ మెంటు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్. పరంధాములు వ్యవహరించనున్నారు. ఈ మేజర్ రీసర్చ్ ప్రాజెక్టు ద్వారా 'తోటి గిరిజన తెగ' కు చెందిన భౌగోళిక, జాతి అస్తిత్వంతో పాటు జనాభా పరిణామం, సామాజిక, ఆర్థిక మార్పులను అధ్యయనం చేయడం. 'తోటి' తెగకు చెందిన విలక్షణమైన పచ్చబొట్లు, కింకిరి పాటలు కథలను సాంస్కృతిక నేపథ్యంలో అధ్యయనం చేయనున్నట్లు ప్రధాన పరిశోధకులు డాక్టర్ రామ్ షెపర్డ్ తెలిపారు. విభిన్నమైన సజాతీయ సాంప్రదాయ విజ్ఞానాన్ని కలిగివున్న 'తోటి' తెగ అస్తిత్వాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు, భారతీయ సమాజానికి తెగ ఔచిత్యాన్ని తెలియజేయడం కోసం కృషి చేస్తామని సహ పరిశోధకులు డాక్టర్ సిహెచ్ పరంధాములు పేర్కొన్నారు. తమను పరిశోధన చేసే విధంగా ప్రోత్సహిస్తున్నందుకుగాను భారత ప్రభుత్వ ఐసీఎస్ఎస్ఆర్ సంస్థకు, ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్, ఓయూ సోషియాలజీ డిపార్ట్‌మెంటుకు డాక్టర్ రామ్ షెఫర్డ్, డాక్టర్ సిహెచ్ పరంధాములు కృతజ్ఞతలు తెలిపారు.



డాక్టర్ రామ్



సిహెచ్. పరంధాములు

హిల్స్‌లో మరో భవనం సీజ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ రోడ్ నెంబర్1లోని రోక్సాన టవర్ బిల్డింగ్‌ను సీజ్ చేయడానికి గురువారం (మార్చి 20) జీహెచ్ఎంసీ అధికారులు చేరుకున్నారు. ప్రాపర్టీ ట్యాక్స్ పెండింగ్‌లో ఉన్నందున సీజ్ చేస్తామని నోటీసులు ఇచ్చారు. రోక్సాన బిల్డింగ్‌కు హెడీఎఫ్‌సీ బ్యాంక్ కార్పొరేట్ ఆఫీస్ నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఓనర్లు అయితే గత ఏడేండ్లుగా ప్రాపర్టీ ట్యాక్స్ చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టారు బ్యాంకు నిర్వాహులు. దీనిపై గతంలో అనేక సార్లు నోటీసులు ఇచ్చినా కూడా స్పందించడం లేదని చెబుతున్నారు. ట్యాక్స్ కట్టకుండా ఇన్ని ఏండ్లుగా కనీసం స్పందించడం లేదనే కారణంగా బిల్డింగ్ ను సీజ్ చేయడానికి వచ్చామని అధికారులు తెలిపారు.

ఈటల రాజేందర్‌కు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఓయూ

మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదిన సందర్భంగా హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆయనను కలిసి శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా మాజీ కార్పొరేటర్ వసంత యాదవ్, నర్సింగరావు ఆయనను కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

నవతెలంగాణ-బేగంపేట్

కాలనీలో పర్యటించిన కార్పొరేటర్



నవతెలంగాణ-కంటోన్మెంట్

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గురువారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అస్మత్‌పేట్ పార్క్ విల్లా కాలనీ లో పర్యటించారు. స్థానికులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో డ్రయినేజీ సమస్య, కరెంటు తీగల సమస్య ఉందని స్థానికులు కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లార. టూ పేస్ లైన్ త్రి ఫేస్‌గా మార్చాలని వీది . దీపాలను ఏర్పాటు చేయాలని ఇంకా మోరీలపై మాన్యువల్సు కూడా ఏర్పాటు చేయాలని స్థానికులుకు తెలిపారు. దీంతో ఆయన అధికారులకు చెప్పి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ మేనేజర్ ఆశ, వాటర్ బాల్స్ మేనేజర్ తేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ సాంబశివరావు, ఎలక్ట్రికల్ కృష్ణ, ఓం ప్రకాష్, లక్ష్మణ్ యాదవ్. స్లీపింగ్ శ్రీనివాస్ గౌడ్, కూకట్‌పల్లి కాన్సెన్సీ మైనార్టీ ప్రెసిడెంట్ సయ్యద్ ఎజాజ్ ఆరిఫ్ పాల్గొన్నారు.

యూఎస్ వెళ్లే కలను నిజం చేస్తానంటూ.. వ్యక్తి మోసం



నవతెలంగాణ-బంజారాహిల్స్

యూఎస్ వెళ్లే కలను నిజం చేస్తానంటూ హైదరాబాద్ గాంధీనగర్‌కు చెందిన నితిన్ మోసం చేశాడంటూ సునీత అనే మహిళ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆరోపించింది. అనంతరం సునీత మాట్లాడుతూ.. తాను మహారాష్ట్ర వాస్తవ్యురాలినని అయితే 2009వ సంవత్సరంలో హైదరాబాద్‌కు వచ్చి వృత్తిరీత్యా కొన్ని కంపెనీలకు ఫ్రీ లాన్సర్‌గా మార్కెటింగ్ వృత్తిలో ఉన్నట్టు తెలిపారు. అయితే 2023వ సంవత్సరంలో తన ఫ్రెండ్ అయినా మరో మహిళా ద్వారా పరిచయమైన నితిన్ తన చిరకాల కలా అయినా యుఎస్ వెళ్లడానికి అన్ని రకాలుగా సహకరిస్తానంటూ తనను శారీరకంగా, ఆర్థికంగా వాడుకొని రెండు సంవత్సరాలు గడిచాక దాటవేస్తూ ఇది ఏంటి అని అడిగిన నన్ను దుర్భాషలాడుతూ భౌతిక దాడికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ విషయమై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశానని వెంటనే ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు స్పందించి మరొక ఆడపిల్లకు ఇతని వల్ల మోసం జరగకుండా చర్యలు తీసుకొని తనకూ న్యాయం చేయాలని అభ్యర్థించారు.

ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలి



- బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా తక్షణమే స్థానిక సంస్థలు, విద్యా, ఉద్యోగ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనీ, రిజర్వేషన్ కల్పిస్తూ ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయాలని బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వాన్ని ఉద్దేచించి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి బీహర్ సీఎం నితీష్ కుమార్, మాజీ సీఎం ఎన్టీఆర్‌లను ఆదర్శంగా తీసుకోవాలనీ 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచి బీసీల పట్ల చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన కులగణన లెక్కల ఆధారంగా బీసీలకు స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ రాజారామ్ యాదవ్ డిమాండ్ చేశారు. న్యాయ సమీక్ష పేరుతో సుప్రీంకోర్టు 42 శాతం రిజర్వేషన్లను కొట్టివేస్తే చేతులు దులుపు కోవచ్చని..రేవంత్ రెడ్డి చూస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ అడ్వకేట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు లోడంగి గోవర్ధన్ యాదవ్, బీసీ జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర నాయకుడు మేకల కృష్ణ, బీసీ ఆజాదీ సంగ్ దేశ గాని మహేష్ గౌడ్, అంబేద్కర్ ఆజాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంగర నరహరి, ఓయూ జేఏసీ అధ్యక్షుడు డాక్టర్ ఎలిచాల దత్తాత్రేయ, విద్యార్థి నిరుద్యోగ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి రాజు, ఓయూ జేఏసీ నాయకుడు జక్కుల మధు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకులు అంటే ఈ ప్రభుత్వానికి చిన్న చూపు

- కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గ పరిధిలోని జూబ్లీహిల్స్ డివిజన్ ఇంద్ర నగర్, జవహర్ నగర్, సాగర్ సొసైటీ, ఆరోరా కాలనీ, కమలాపురి కాలనీలా నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏండ్ల తరబడి కోరుతున్న ప్రజల నిరీక్షణకు గురువారం మోక్షం లభించింది. బంజారాహిల్స్ తట్టి ఖానా నుంచి వచ్చే నీటిని రోడ్ నెంబర్ 14 కేబీ ఆర్ పార్క్ జంక్షన్ వద్ద నుంచి నూతనంగా 450 ఎంఎం డయా పైప్ లైన్ నిర్మించి టీడీపీ ఆఫీస్ వద్ద ఉన్న పైప్ లైన్‌కి లింక్ చేయడం ద్వారా డివిజన్ పరిధిలోని దాదాపు బస్తీ కాలనీలో నీటి సమస్య తీరనున్నట్టు స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ తెలిపారు. నీటి పైప్ నిర్మాణ పనులను వాటర్ బోర్డు సీఎం హరిశంకర్, డీజీఎం సరళ, మేనేజర్ రాంబాబులతో కలిసి ఎమ్మెల్యే, కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్ స్థానిక కాంగ్రెస్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సుమారు రూ.67 లక్షల నిర్మించా తలపెట్టిన పనులను ప్రారంభించారు. అనంతరం ఇంద్రానగర్ గుడిసె వాసుల తాగు నీటి సమస్య, ట్యాంకర్ల వినియోగం, కరెంటు సరఫరా వీధి దీపాలనూ అమర్చడంతో పాటు రహదారుల మరమత్తును నూతన రహదారుల ప్రక్రియతో కమలపురి కాలనీ సాగర్ సొసైటీలలో కార్పొరేటర్ పర్యటించారు. ఈ పనులు పూర్తయితే ప్రజలకు నీటి కొరత సమస్య తీరుతున్నట్టు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలు అంటే చిన్న చూపని బీసీ నాయకుడైన మాజీ మంత్రి నియోజకవర్గం ఎమ్మెల్యే దానం నాగేందర్ అసెంబ్లీలో ప్రస్తావించే పరిస్థితి ఏర్పడిందంటే ఈ ప్రభుత్వం ప్రజాపాల ప్రభుత్వం ఎలా అవుతుంది చెప్పాలని ప్రశ్నించారు. తులం బంగారి ఆడబిడ్డలకు స్కూటీలు 2500 చేత నిరుద్యోగులకు 3000 ఎప్పుడు ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు.



సీఎం చిత్రాపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

రాష్ట్ర బడ్జెట్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు రూ.3101.21 కోట్లు కేటాయించడం హర్షం వ్యక్తం చేస్తూ గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి రహమత్ నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి డివిజన్ నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి జీహెచ్ఎంసీ ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జీహెచ్ఎంసీ ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడం కష్టంగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడ్జెట్‌లో 10 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హామీ అమలు చేసినట్టు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నల్లకండువా ఏ కండువా కోసం పనిచేస్తుందో చెప్పాలి

- మొట్ట మొదటి ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

వర్గీకరణకు సపోర్ట్‌గా సుప్రీం కోర్టుకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్‌ను బహిర్గతం చేయాలనీ నల్లకండువా ఏ కండువా కోసం పనిచేస్తుందో చెప్పాలి. మాయ మాటలు చెబుతూ మాదిగలను మోసం చేస్తున్న మంద కృష్ణకూ అమరులైన మాదిగ బిడ్డలు గుర్తురా. .అంటూ మొట్ట మొదటి ఎమ్మార్పీఎస్ ఉద్యమకారులు కాంగ్రెస్ నాయకులు సతీష్ మాదిగలు ప్రశ్నించారు. ఒకవోటు రెండు రాష్ట్రాలు అని తీర్మానం చేసి తెలంగాణను మోసం చేసిన బీజేపీ ఎస్సీ వర్గీకరణకు బీజేపీ నాయకులు బంగారు లక్ష్మణ్, వెంకయ్య నాయుడు, బండారు దత్తత్రేయ, కిషన్ రెడ్డి, అమిత్ షా, నరేంద్ర మోడీ మద్దతుగా నిలిచారాని, వారు బీజేపీ మద్దత్తు లేకపోతె వర్గీకరణ అయ్యేది కాదంటున్న కృష్ణ మాదిగ 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. కేంద్రంలో 10 సంవత్సరాల నుంచి ఉన్న బీజేపీ ఎందుకు ఉషామేహరా కమిషన్ రిపోర్ట్ గురించి పట్టించు కోలేదని నిజంగానే వర్గీకరణకు బీజేపీ కట్టుబడి ఉన్నదే అయితే పార్లమెంట్‌లో ఆర్టికల్ 341 ను సవరించి పదేండ్ల క్రితమే ఎస్సి వర్గీకరణ చేయవచ్చు కదా... ఎందుకు చేయలేదో కృష్ణ మాదిగ చెప్పాలనీ డిమాండ్ చేశారు. వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంను సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి దామోదర్ రాజ నర్సింహాను ఎందుకు తిడుతున్నాడో చెప్పాలని రేవంతన్న మాదిగలను మోసం చేయలేదు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు మెజస్,పాలడుగు శ్రీనివాస్,లింగాల పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓయూ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి



- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు వినతి
- కాంగ్రెస్ నిరుద్యోగ జేఏసీ, ఓయూ జేఏసీ

నవతెలంగాణ-ఓయూ

ప్రజాస్వామ్యబద్ధమైన విద్యార్థి నిరుద్యోగ శాంతియుత నిరసనలకి వ్యతిరేఖంగా ఓయూ రిజిస్ట్రార్ విడుదల చేసిన ఉత్తర్వులను ఉపసంహరించుకునే విధంగా కృషి చేయాలని గురువారం టీపీసీసీ అధ్యక్షలు మహేష్ కుమార్ గౌడ్‌ని కాంగ్రెస్ నిరుద్యోగ జేఏసీ, ఓయూ జేఏసీ నాయకులు కోటూరి మానవతారాయ్, కొప్పుల ప్రతాపరెడ్డి, కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో అనీల్ కామ్డే,హేమంత్ చౌదరి, మల్యాల కార్తిక్ రెడ్డి, వంగూరి శివ, దోటి శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

సేవా చేసే భాగ్యం అందరికీ దక్కదు..

- మంచుకొండ ప్రకాశం



నవతెలంగాణ-బంజారాహిల్స్

సేవా కార్యక్రమాలతోనే నిజమైన సంతృప్తి లభిస్తుందని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, ఈ భాగ్యం అందరికీ దక్కదనీ మంచుకొండ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, చైర్మెన్ అండ్ మేనేజింగ్ ట్రస్టీ మంచుకొండ ప్రకాశంలు అన్నారు. నిమ్స్ ఆస్పత్రి ప్రధాన గేటు వద్ద మంచుకొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఫౌండేషన్ డైరెక్టర్లు రవికుమార్, సురేందర్, వరుణ్ కుమార్,అరుణ్ కుమార్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంచుకొండ ప్రకాశం మాట్లాడుతూ.. ఎంత సంపాదించినా రాని ఆనందం సమాజ సేవలో లభిస్తుందని అన్నారు. సమాజం నుంచి లబ్ధి పొందుతున్న వారు తమ వంతుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తే ఎంతోమందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. గత 10 ఏండ్లుగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తూ ఎంతోమంది దాహార్తిని తీర్చడం భగవంతుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నామని అన్నారు. నిత్యం వేలాది మంది రోగులు వారి సహాయకులతో పాటు పంజాగుట్ట ప్రధాన రహదారిపై ప్రయాణించే వారి కోసం ఏర్పాటుచేసిన చలివేంద్రం ద్వారా రోజు సుమారు పదివేల లీటర్ల నుంచి 20 వేల లీటర్ల నీటిని అందించినట్లు చెప్పారు. వాటర్ బోర్డు సహకారాలతో ఏర్పాటు చేసిన శిబిరం వేసవి ముగిసే వరకు కొనసాగుతుందని అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా నిమ్స్ హాస్పిటల్ లో తోపాటు గాంధీ, నీలోఫర్ ఆసుపత్రుల్లో యంత్రాలను అందించినట్లు చెప్పారు. ప్రభుత్వం అవకాశం కల్పిస్తే ప్రభుత్వ ఆస్పత్రుల వద్ద శుద్ధి చేసిన ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు శ్రవణ్, ఆదినారాయణ, మల్లేష్, సతీష్ తోపాటు మంచుకొండ ఉద్యోగులు పాల్గొన్నారు.

జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం



నవతెలంగాణ-సిటీబ్యూరో

జలమండలిలో ముగ్గురికి కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు లభించాయి. బోర్డులో విధులు నిర్వర్తిస్తూ ఉండగా మరణించిన ముగ్గురి ఉద్యోగుల వారసులకు వారి వారి విద్యార్హతలు బట్టి, కారుణ్య నియామకం కింద ఉపాధి కల్పించారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాల్ని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో ఈడీ మయాంక్ మిట్టల్ వారికి గురువారం అందించారు. ఈ సందర్భంగా ఆయన వారికి శుభాకాంక్షలు తెలియజేసి బాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీ అండ్ ఏ సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్ పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో మున్సిపల్ శాఖకు, ఇతర అంశాలకు కేటాయించిన నేపథ్యంలో బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ ఎండీ. బాబా ఫసియుద్దీన్, సతిమణి హబీబా సుల్తానా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మున్సిపల్ శాఖకి, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందరి సముచితంగా అధికమొత్తంలో బడ్జెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చెసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్, బస్తీ అధ్యక్షులు అనంద్ కుమార్, కాసుల మహేష్ చెట్టి దేవేందర్, బల్ రాజు గౌడ్, గోగుళ్ల వెంకటేశ్, వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ వినయ్ వర్మ, రాము గౌడ్, మున్నా, కృష్ణ, షన్ను, జరీనా, వేముల రేణుక, లక్ష్మి నాయక్, నర్స, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ జన్మదిన వేడుకలు నిర్వహించిన నామినేటెడ్ సభ్యురాలు



నవతెలంగాణ-కంటోన్మెంట్

మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ జన్మదినం పురస్కరించుకొని బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మదా, మల్లికార్జున్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలుత సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ బీజేపీ నాయకులతో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. బొల్లారంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ కంటోన్మెంట్ జనరల్ హాస్పిటల్‌లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ఆస్పత్రిలో ఉన్న సమస్యలపైన ఆరా తీసి వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తాం అని ఇచ్చారు. జూబ్లీ బస్టాండ్ వద్ద ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు ధనుంజయ్ చారి, కెవి నరసింహరావు, బీఎస్. శీను, అజయ్ గౌడ్, శ్రీకాంత్, కిరణ్, కంటోన్మెంట్ నాయకులు పాల్గొన్నారు.

సిలిండర్ బ్లాస్ట్ ఉలిక్కి పడ్డ జనం



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎల్వీ ప్రసాద్ బ్యాక్ సైడ్ ఇంద్రనగర్ రామ మందిరం కమాన్ పక్క వీధిలో సెకండ్ ఫ్లోర్‌లో గ్యాస్ సిలిండర్ బ్లాస్ట్ కావడంతో ఒక్కసారిగా జనం ఉలిక్కి పడ్డారు. వెంటనే జూబ్లీహిల్స్ అగ్నిమాపక శాఖ ఔట్ పోస్ట్, బంజారా హిల్స్ పోలీసులకు స్థానికులు సమాచారం ఇవ్వడంతో సకాలంలో వచ్చి మంటలను అదుపు చేసి ప్రాణ నష్టం వాటిల్లకుండా కాపాడారు. సిలిండర్ బ్లాస్ట్ వల్ల దాని పక్క నివాసంలో సామాగ్రి కొంత మేరకు ధ్వంసం అయ్యాయనీ ఫైర్ సేఫ్టీ అధికారి సాయి రెడ్డి తెలిపారు. ఫైర్ సేఫ్టీ అధికార యంత్రాంగం అప్రమత్తమైన ఏం లాభం లేదని, వెళ్లడానికి రహదారి లేకుండా నివాసాలు ఏర్పాటు చేసుకొని మరీ ఇరుకు నిర్మాణాలు చేపట్టిన నివాస యజమానులు ఒక్కసారైనా ఆలోచిస్తే బాగుంటుందని అధికారులు అభిప్రాయాలను వెల్లడించారు.

మూడుచింతలపల్లి రికార్డుల ఆకస్మిక తనిఖీ చేసిన డీపీఓ

నవతెలంగాణ -శామీర్‌పేట



గ్రామపంచాయతీ రికార్డులు ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని మేడ్చల్ జిల్లా ఇంచార్జి డీపీఓ సాంబశివరావు పంచాయతీ కార్యదర్శిలకు సూచించారు. గురువారం మండల కేంద్రం మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీని ఇన్‌చార్జి డీపీఓ సాంబశివరావు సందర్శించి పంచాయతీ రికార్డులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంటి, వాణిజ్య పన్నులు వంద శాతం వసూలు చేయాలని సెక్రటరీకి ఆదేశించారు. అదేవిదంగా వేసవి కాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని రైతుల బోర్ మోటార్లను, ప్రభుత్వ బోర్ మోటార్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. నర్సరీ లో పెరుగుతున్న మొక్కలను కాపాడాలని సూచించారు. గ్రామ పంచాయతీల రికార్డులను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. మూడు చింతలపల్లి గ్రామ పంచాయతీ రికార్డులన్ని పరిశీలించి సక్రమంగా ఉన్నాయని డీపీఓ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు

విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

- మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ల్యాబ్‌లను కలెక్టర్‌తో కలిసి మంత్రి పరిశీలన

నవతెలంగాణ-బేగంపేట/సిటీబ్యూరో

విద్య ప్రాముఖ్యతను గుర్తించి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం సికింద్రాబాద్ నల్లగుట్ట బలంరాయి ప్రభుత్వ బాలురతో ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఏఎక్సెల్ ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ , సైన్స్ ల్యాబ్‌లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలసి మంత్రి పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. సంవత్సరం మొత్తం చదివింది కాదు.. పరీక్షల్లో అనుసరించే ఆ మూడు గంటలు కీలకమని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆరో తరగతి విద్యార్థులతో మాట్లాడారు.. వారిలో ఉన్న ఇంగ్లీష్, హిందీ లాంగ్వేజ్ స్కిల్స్‌ను పరిశీలించి బాగా చదువుకోవాలని సూచించారు. వారిని మూడు అంశాల్లో మోటివేట్ చేశారు. చదివే స్కిల్స్ ,రాసే స్కిల్స్, ఏదైనా సమస్య



వచ్చినప్పుడు ఎలా ఎదుర్కోవాలో వారికి అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించి.. నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని ఏఐ ఆధారిత కంప్యూటర్ ల్యాబ్ ద్వారా విద్యార్థుల పర్ఫామెన్స్ ఎప్పటికప్పుడు పరిశీలించవచ్చని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డీఈవో ఆర్.రోహిణి సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదర్శ ప్రాయ నటుడు శోభన్ బాబు

- పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కోలేటి దామోదర్

నవతెలంగాణ-కల్చరల్

క్రమ శిక్షణ, నటన పట్ల ఆంకిత భావం శోభన్ బాబు మరణించి దశాబ్ది పైగా గడచినా అయన గురించి ఇప్పటికీ స్మరించుకునే లా చేస్తోంది అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ పూర్వ చైర్మెన్ కోలేటి దామోదర్ అన్నారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా మారుతీ కళా వేదిక పై సీల్ వెల్ కార్పొరేషన్ శ్రుతి లయ ఫౌండేషన్ నిర్వహణ లో భాషా సాంస్కృతిక సౌజన్యం లో విఖ్యాత నటుడు శోభన్ బాబు వర్ధంతి సందర్భంగా సీల్ వెల్ సినీ సుశ్వరాలు 72 వ భాగం గా ఎవరీ చక్కని వాడు శీర్షిక న శోభన్ బాబు నటించిన సినిమాలలోని పాటలను గాయనీ గాయకులు ఆలపించారు. ఆమని సుభాష్ చంద్ర తేజ రాజన్ ఇందు నయన తదితరులు



మధురమైన పాటలతో శ్రోతలను ముగ్దులను చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కోలేటి దామోదర్ మాట్లాడుతూ సినీ సుస్వరాలు పేరిట నిరాటకం గా 72 కార్యక్రమాలు నిర్వహించి ఆమని గాయనీ గాయకులు కు వేదిక కల్పించారని అభినందించారు. అనంతరం శోభన్ బాబు సేవా సమితి స్థాపకుడు రామ కృష్ణ తో పాటు ఇతర గాయనీ గాయకులు ను సత్కరించారు ఆమని కార్యక్రమం నిర్వహించారు

వికలాంగులకు యూనిక్ డిజిబిలిటీ ఐడెంటి కార్డులు



- జిల్లా రెవెన్యూ అధికారి వెంకట చారి

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలో వికలాంగులకు జారీ చేసే యూనిక్ డిజిబిలిటీ ఐడెంటి కార్డు(యూడీఐడీ) ఏ విధంగా పొందవచ్చు అనే అంశంపై వికలాంగుల ప్రతినిధులకు జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి వివరించారు. గురువారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో వివిధ రకాల వికలాంగ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో యూడీఐడీ కార్డును ఏ విధంగా నమోదు చేసుకోని.. పొందవచ్చునో వికలాంగ ప్రతినిధులకు వివరించారు. వికలాంగ ప్రతినిధులు అడిగిన వివిధ రకాల సంశయాలకు జిల్లా రెవెన్యూ అధికారి ఓపికగా సమాధానం ఇచ్చారు. ఈ యూడీఐడీ కార్డులు కొత్తగా ఇస్తున్న కారణంగా వికలాంగ మిత్రులకు వచ్చే వివిధ రకాల అనుమానాల నివృత్తికి కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక సెల్ ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యాలయ పని దినాలలో కలెక్టర్ కార్యాలయంలో అందుబాటులో ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో వికలాంగులు వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ జిల్లా సహాయ సంచాలకులు రాజేందర్, సి సెక్షన్ సూపరిండెంట్ సునీత, వికలాంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో ఎంఎన్‌జేలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డా.సయ్యద్ మాజీదుల్లా హుస్సేని(ముజీబ్) ఆధ్వర్యంలో గురువారం ఎంఎన్‌జే క్యాన్సర్ ఆస్పత్రి ప్రాంగణంలో సుమారు 600 మంది పేద రోగుల సహాయకులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి టీఎన్జీవోస్ యూనియన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్, ప్రచార కార్యదర్శి వైదిక్ శాస్త్ర, సభ్యులు ముఖీమ్ ఖురేషి, క్యాన్సర్ ఆస్పత్రి యూనిట్ అధ్యక్షులు బి.శివకుమార్, కార్యదర్శి చంద్రశేఖర్, కుటుంబ సభ్యులు సయ్యద్ వసీం అమీర్, సయ్యద్ రిజ్వాన్, ఏపీఆర్వో మహ్మద్ వహీద్, మహ్మద్ హబీబ్ చావుష్, మహ్మద్ అబ్దుల్ ముస్తఫా పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు డాక్టర్ ముజీబ్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులు, స్నేహితులు, తోటి ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినందుకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యుత్‌శాఖకు బడ్జెట్‌లో రూ.21,221 కోట్లు

- గత ఏడాది కంటే రూ.4,815 కోట్లు అధికం
- హర్షం వ్యక్తం చేసిన పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యుత్ శాఖకు రూ.21,221 కోట్లు కేటాయించిందనీ, గతేడాది కంటే ఈసారి రూ.4,815 కోట్లు అధికంగా పెంచడంపై తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రత్నాకర్‌రావు, సదానందం గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇంత పెద్దఎత్తున నిధులు కేటాయించినందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణాలో రోజు రోజుకి పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా కొత్త పవర్ ప్లాంట్లు. సోలార్ విండ్, రివర్స్ పంపింగ్ ద్వారా విద్యుత్ ఉత్పత్తిని జెన్‌కో ద్వారానే నిర్మించారనీ, ట్రాన్స్‌కో, డిస్కంలలో నెట్‌వర్క్‌ను వేసవికి అనుగుణంగా చర్యలు చేపట్టినందుకు విద్యుత్ సంస్థ





యాజమాన్యానికి ముఖ్యంగా సహకరించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకి వారు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు, అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను, మెరుగైన సేవలు అందించి విద్యుత్ సంస్థకు మంచి పేరు తేవాలనీ, రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఇంజినీర్లందరికీ రత్నాకర్‌రావు, సదానందం పిలుపునిచ్చారు.



'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'లో అడ్మిషన్ల కోసం హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ నేతృత్వంలో డ్రా నిర్వహించారు. ఈ స్కూల్‌లో అడ్మిషన్ల కోసం పోటీ నెలకొందని సీపీ తెలిపారు. అడ్మిషన్ల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. 1నుంచి 5వ తరగతి అడ్మిషన్ల కోసం గురువారం మంచిరేవులలోని వైఐపీఎస్ క్యాంపస్‌లో డ్రా తీశారు. ప్రతి తరగతిలో 40చొప్పున సీట్లున్నాయి. వాటిల్లో ప్రతి తరగతిలో పోలీస్ సిబ్బంది పిల్లలకు 20సీట్లను కేటాయించగా, మిగిలిన 20సీట్లు జనరల్ కేటగిరిలో భర్తీ చేస్తారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులతోపాటు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

శుక్రవారం | మార్చి 21, 2025 | www.navatelangana.com

యువతి యువకుడిని బెదిరించిన దుండగులు

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

నవతెలంగాణ మలక్‌పేట్

త్వరలో వివాహం కాబోయే ఇద్దరు యువతీ యువకులను ఐదుగురు దుండగులు బెదిరించి కారును ధ్వంసం చేసిన సంఘటన మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ కు చెందిన వంశీకృష్ణకు సైదాబాద్ కు చెందిన యువతికి వివాహం నిశ్చయించారు. ఈ క్రమంలో ఇరువురు ఈ నెల 18వ తేదీన రాత్రి 7 గంటల సమయంలో మలక్‌పేట్ లోని హిల్స్ గ్రౌండ్ వద్ద కారులో కూర్చొని సరదాగా మాట్లాడుకుంటున్నారు. సమీపంలో ఐదుగురు దుండగులు వారిద్దరిని గమనించి కారు దగ్గరకు వచ్చారు. కాదు అద్దాలు తీసి బయటకు రావాలని భయపెట్టారు. దీంతో వంశీకృష్ణ కారును పోనించారు. వెంటనే ఇద్దరు దుండగులు కారు ముందు కూర్చుని అద్దాలు పగలగొట్టారు. అయినా వంశీ కారు ఆపకపోవడంతో దూకి పరారయ్యారు. ఈ క్రమంలో దారిలో ఉన్న రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టాడు. జరిగిన విషయాన్ని పోలీసులకు తెలుపటంతో సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తున్నారు



అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి

నవతెలంగాణ-చంపాపేట్

శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయంలో 10 వ వార్షికోత్సవ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఐ.ఎస్.సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. స్థానికులు హరినాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, అమ్మవారి ఆశీర్వాదంతో భక్తులందరూ బాగుండాలన్నారు. అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజించాలన్నారు. రమేష్ , లక్ష్మీనారాయణ, రాజు, సాయినాథ్, ధనరాజు, పి. రమేష్, బొమ్మల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

ఆడువుల నరికేవేతతో

రాబోవు కాలంలో మార్పులు సంభవిస్తాయి



- జీహెచ్‌ఆర్,గ్రాన్యూల్స్ గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ రన్..

నవతెలంగాణ - బంజారా హిల్స్

గురువారం జలగం వెంగళరావు పార్కులో గ్రాన్యూల్స్ గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ డ్రైవ్ కార్యక్రమానికి యువజన వ్యవహారాలు అండ్ క్రీడల మంత్రిత్వ శాఖ ఫిట్ ఇండియా మద్దతుతో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అతుల్ ధవ్లే,గ్రాన్యూల్స్ ఇండియా చీఫ్ హ్యూమన్ రిసోర్సెస్ ఆఫీసర్ హరి తోట, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ పల్లవి,ఫారెస్ట్ బై హార్ట్‌ఫుల్‌నెస్ జీహెచ్‌ఆర్ మారథాన్ డైరెక్టర్ రచనా మెహతా హాజరై మొక్కలు నాటారు. మూడు సంవత్సరాల వరకు ఈ సంస్థలు ఈ పార్క్ లోని అభివృద్ధి పనులతో పాటు మొక్కలను ప్రభుత్వం జీహెచ్‌ఎంసీ సహకారంతో సంరక్షించే బాధ్యత తీసుకున్నట్లు వారు తెలిపారు. 2024 లోనే,గ్రాన్యూల్స్ గ్రీన్ హార్ట్‌ఫుల్‌నెస్ డ్రైవ్ సుస్థిరత లక్ష్యంలో 88 శాతం లక్ష్యాన్ని సాధించాలని హరితమయ భవిష్యత్తు కోసం కార్పొరేట్ నాయకులు స్వచ్ఛంద సేవకులు మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

రాణి అవంతీబాయి 167వ వర్ధంతి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

జుమ్మేరాత్ బజార్ చౌరస్తా వద్ద గురువారం రాణి అవంతీబాయి 167వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోషామహల్ డివిజన్ కార్పొరేటర్ లాల్ సింగ్, గోల్కొండ జిల్లా అధ్యక్షులు ఉమ మహేందర్ పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లోద్ సమాజ్ మాజీ అధ్యక్షులు రామ్ రాజ్ సింగ్, రమేష్ సింగ్, శంకర్ సింగ్, ఉదయ్ సింగ్, కమల్ సింగ్, నటరాజ్ నందరి, సందీప్ సింగ్, విపిన్ రామవత్, రాము, అమరదీప్ సింగ్, జైపాల్ సింగ్, అక్షయ్ సాహు, రోహిత్ జోహారి, నితిన్ సింగ్ సుధాకర్ గౌడ్, ఉపేందర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌కు సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

బీసీలకు 42శాతంతో చట్టబద్దత కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించేందుకు కృషిచేసిన టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను గురువారం తెలంగాణ గౌడ కల్లుగీ సంఘాల సమన్వయ కమిటీ చైర్మెన్ బాలగౌని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మెన్ ఎలికట్టే విజయ్‌కుమార్ గౌడ్‌లు పూలబొకే, శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం బాగ్‌లింగంపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... కేంద్రానికి బీసీ బిల్లు చట్టబద్దత కోసం పంపించి ఊరుకోబోమని పార్లమెంటు లో తమ సభ్యులతో మాట్లాడించి చట్టబద్దత కోసం కృషిచేస్తామని మహేష్ కుమార్‌హామీ ఇచ్చినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జనగణన, కులగణన చేసేంతవరకు అనే రాహుల్ గాంధీ నినాదాన్ని ఆచరణలో పెడుతున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. 42శాతం స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగంలో కూడా రిజర్వేషన్ అమలు చేయాలని కోరినట్లు తెలిపారు.

విద్యారంగానికి కేటాయించిన నిధులపై ఏఐఎస్‌ఎఫ్ నిరసన

నవతెలంగాణ-హయత్ నగర్



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులపై రంగారెడ్డి జిల్లా అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్‌ఎఫ్) కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ అధ్యక్షతన హయత్‌నగర్‌లోని ఎంఈఓ కార్యాలయ ప్రాంగణంలో గురువారం నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ రూ. 3,04,965 కోట్లు కాగా, విద్యారంగానికి కేవలం రూ. 23,108 కోట్లు మాత్రమే కేటాయించారు." ఇది మొత్తం బడ్జెట్‌లో 7.57% మాత్రమే. ఈ కేటాయింపును "విద్యార్థి లోకానికి తీవ్ర అన్యాయం"గా పుట్టా లక్ష్మణ్ అభివర్ణించారు. "విద్య అనేది రాష్ట్ర అభివృద్ధికి పునాది. అలాంటి విద్యారంగానికి ఇంత తక్కువ నిధులు కేటాయించడం ప్రజా ప్రభుత్వ లక్షణం కాదు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చింది. అయితే, ఈ హామీని పూర్తిగా విస్మరించి, 7.57% నిధులతో సరిపెట్టడం విద్యార్థులను మోసం చేయడమేనని ఏఐఎస్‌ఎఫ్ ఆరోపించింది. "ప్రభుత్వం తమ హామీలను మరిచిపోయిందా? విద్యారంగం అభివృద్ధి లేకుండా రాష్ట్రం ఎలా ముందుకు సాగుతుంది?" అని ప్రశ్నించారు. విద్యారంగానికి కనీసం 30% నిధులు కేటాయించాలని ఏఐఎస్‌ఎఫ్ డిమాండ్ చేస్తోందని ఆయన పునరుద్ఘాటించారు.ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి నియమించకపోవడం పట్ల ఏఐఎస్‌ఎఫ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. "మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయి. ఇది పాలనాపరమైన వైఫల్యాన్ని సూచిస్తోంది" అని పుట్టా లక్ష్మణ్ అన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.తెలంగాణ ప్రభుత్వం ఈ నిరసనలను సీరియస్‌గా తీసుకుని, విద్యారంగ అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా గర్ల్స్ కన్వీనర్ కాటి శ్రావణీ, జిల్లా ఉపాధ్యక్షులు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పత్లావత్ వినోద్ నాయక్, భూక్యా వినోద్, జిల్లా కార్యవర్గ సభ్యులు పార్వతి, ఈనపల్లి ఉపేందర్, వీరమల్ల శివ, హయత్ నగర్ మండల సంయుక్త కార్యదర్శి జూనోతల భాను ప్రకాష్, అబ్దుల్లాపూర్ మెట్టు మండల ఉపాధ్యక్షుడు వట్టి కార్తీక్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సాయిబాబా

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కింగ్ కోఠి క్లస్టర్ ఎస్‌పీహెచ్‌ఓ డాక్టర్ సాయి బాబా అన్నారు. గత రెండు మూడు రోజులుగా విపరీతంగా ఎండలు పెరగడంతో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వడదెబ్బ గురైతే వెంటనే వైద్యుని సంప్రదించాల న్నారు. గురువారం ఆర్‌ఎఫ్ పీటీసీలోని ఆయన కార్యాల యంలో మాట్లాడుతూ.. ఎండలు గత రెండు మూడు రోజు లుగా పెరిగాయని ఎండల వలన శిశువులు, చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వయోవృద్ధులు అనారోగ్యానికి గురవుతారని కావున వీరిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎండ కాలంలో దాహం వేయకపోయినా వీలైనప్పుడల్లా తగినంత నీరు తాగండి అని సూచించారు. డిహైడ్రేషన్ గురికాకుం డా చూసుకోవాలన్నారు. మజ్జిగ, నిమ్మరసం, అంబలి ఇలాంటి పానీయాలను తీసుకో వాన్నారు. బయటికి వెళ్ళే టప్పుడు తలపై టోపీ గాని, తెల్లని వస్త్రం కానీ కప్పు కోవాలని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎండలో బయటికి వెళ్ళకూడదని ప్రజలకు సూచించారు. నాంపల్లి క్లస్టర్, కింగ్ కోఠి క్లస్టర్ లోని అన్ని ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాల్లో, వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తల దగ్గర ఓఆర్‌ఎస్ పాకెట్లు సిద్ధంగా ఉంచామని తెలిపారు. వైద్యులు, వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని సమయపాలన పాటించని వారిపై చట్ట పరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బస్తీ దవాఖాన, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది 9 గంటల వరకు అందుబాటులో ఉండాలని సూచించారు.

హనుమాన్ ఆలయం హుండీ ఆదాయం రూ. 40 లక్షలు

నవతెలంగాణ-చంపాపేట్



ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో హుండీ లెక్కించారు. దేవాలయం హుండీ లెక్కింపు ఆదాయం 105 రోజులకు రూ.40,83,498, అమెరికా డాలర్లు 83, గ్రేట్ బ్రిటన్ ఫండ్స్ 10, వచ్చినట్లు కార్యనిర్వాహక అధికారి లావణ్య తెలిపారు. స్వామి వారి ఆలయం అర్చకులు అంబయ్య, సంతోష్ కుమార్, శ్రవణ్ కుమార్, సిబ్బంది ఎం. వెంకటయ్య, రమాదేవి, వేణుగోపాల్, స్వాతి, ధర్మకర్త ఆనంద్ గౌడ్, శివకేశవ స్వచ్ఛంద సేవ సమితి వాలంటర్లు భక్తులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.